ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

Entered

స్నేహ

జూలై 4, 2010



చంచల్ పెట్రోల్

హ్యాపీబర్త్‌డే

(2010 జూలై 4 నుంచి
2010 జూలై 10 వరకు)

టి.అభినయ్
9సం॥, జులై-5
భారతి-నర్సింహ
పటేల్‌గూడ-రంగారెడ్డి

పి. ఆశాప్రమతి
6సం॥, జులై-2004
ఉమా చండీశ్వరి-సతీష్
యానాం

డి. వి. సాయిదినేష్
3సం॥, జులై-5
నారాయణమ్మ-వెంకటేశ్వరరావు
మార్కాపురం-ప్రకాశం

అనన్య
2సం॥, జులై6-2008
లక్ష్మి-అరవింద్
తిరుపతి-చిత్తూరు

ఆర్. నిఖిల్
1సం॥, జులై-10
లీల-సతీష్
తుకారాం
గేట్-సికిం౹దాబాద్

డి. గ్రీష్మ
10సం॥, జులై-2000
రాజేశ్వరి-రాజయ్య
డోర్నకల్-వరంగల్

ప్రకాష్(చిన్ను)
6సం॥, జులై-7
రాణి-నాగేశ్వరరావు
కృష్ణలంక-విజయవాడ

డి. గౌతమ్
3సం॥, జులై-4
భాగ్యమ్మ-కొండారెడ్డి
కదిరి-అనంతపురం

ఆహ్వానం

మీ చిన్నారులకు కూడా ఇలా పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పాలని ఆశ పడుతున్నారా! అయితే ఆలస్యం ఎందుకండి! వెంటనే పోస్ట్ కార్డు తీసుకోండి. దాని మీద మీ బాబు- పాప పేరు , పుట్టిన తేదీ, నెల, సంవత్సరం, ఊరు , తల్లిదండ్రుల వివరాలు రాసి పోస్ట్ చేయండి. అన్నట్టు కార్డు పై కలర్ ఫొటో అతికించడం మరువకండి. అయితే మీ చిన్నారి వివరాలను 15 రోజుల ముందుగానే మాకు అందేవిధంగా పంపగలరు.

మా చిరునామా
హ్యాపీ బర్త్‌డే, ప్రజాశక్తి ప్లాట్ నెం. 21/1,
ఎం.హెచ్ భవన్
ఆజమాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, బాగ్‌లింగంపల్లి,
హైదరాబాద్-500 020
email-
venkateshcartoon@gmail.com

ENTERED

మనలో మాట

ఆహా...ఏమి భాగ్యము?



యాత్రలు ఎన్ని రకాలో! విజ్ఞానయాత్రలు, విహారయాత్రలు, ఆధ్యాత్మిక యాత్రలు, పర్యాటక యాత్రలు, ప్రేమయాత్రలు...ఈ మధ్య బాగా పాపులర్ అయిన పాద యాత్రలు, ఓదార్పు యాత్రలు.. ఇలా ఎన్నైనా చెప్పకోవచ్చు. కానీ... అతి త్వరలో భాగ్యనగరి కార్పొరేటర్లు చేయనున్న యాత్ర మాత్రం ఈ భూప్రపంచం మీద ఎవ్వరూ చేసుండరు. అది పూర్తిగా 'చెత్త' యాత్ర. అధికారిక చెత్త అధ్యయన యాత్ర.

రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో చెత్త ఎత్తివేసే పనిని రాంకీ ఎన్విరో అనే ప్రయివేటు సంస్థకు అప్పగించాలన్నది బల్దియా ఆలోచన. అయితే ఈ మహానగరంలో పేరుకుపోయే మెగా చెత్తను బహు శుభ్రంగా ఎత్తివేయగలమన్న భరోసా బల్దియాకు కల్పించాల్సిన బాధ్యత రాంకీదే కదా. అందుకుగాను అది ఓ యాత్రకు ప్లాన్ చేసింది. రాజధానిలోని 150 మంది కార్పొరేటర్లను ఎంచక్కా విమానంలో ఢిల్లీ, ఆగ్రా తీసుకెళ్లి మరీ తాము చెత్తను ఎంత శుభ్రంగా ఏ పద్ధతుల్లో ఎత్తిపోస్తామో చూయిస్తామంది. రాంకీ నోట యాత్ర మాట రాగానే మన వాళ్లు గాలిలో తేలిపోతూ సిద్ధం సుమతీ అనేశారు. అయితే...ఇంతలోనే మహిళా కార్పొరేటర్లకో 'ధర్మ' సందేహం కలిగింది. అదేమంటే ...తమ పతిదేవులు లేకుండా అంత దూరం ఒంటిగా రావడమెలాగన్నారు. వారి పతిభక్తికి సంతసిస్తూ వారిష్ట ప్రకారమే కానిద్దామంది రాంకీ. మేమేం పాపం చేశాం? మా భార్యలెందుకు రాకూడదు? అంటూ పురుష కార్పొరేటర్లు ప్రశ్నించారు. అందరినీ తీసుకెళ్తే అయ్యే ఖర్చును లెక్కేసుకున్న రాంకీ తల పట్టుకొందట.

చెత్త ఎత్తే పని రాంకీకి అప్పగిస్తే తమ ఉద్యోగాలు ఊడతాయని పారిశుధ్య కార్మికులు ఓ పక్క భోరుమంటుంటే...భాగ్యనగరి కార్పొరేటర్లు మాత్రం తమ జీవిత భాగస్వాములతో ఎప్పుడెప్పుడు యాత్రకు బయల్దేర్దామా అని ఎదురు చూస్తున్నారు. అంత దూరాన కూడా పతులకు 'సేవ' చేసుకుని తరించే 'భాగ్యం' కలిగినందుకు ఉబ్బితబ్బిబ్బవుతున్నారు. అంతేగానీ... రాంకీ సంస్థ యాత్రల ఎరతో భాగ్యనగర వాసుల డబ్బును ఊడ్చే... వీధులు శుభ్రంచేసే కార్మికులను వీధులకీడ్చే ప్లాన్‌లో వుందన్న విషయాన్ని పట్టించుకోవడంలేదు. ఎంత మంద'భ్యాగ్య'ము!

★

ఈ సంచికలో....

టపా	...	2
నవ్వుల్ పువ్వుల్	...	3
కవిత్వమ్	...	6
తెల్సా	...	7
సినిమాకబుర్లు	...	8
క్రైమ్‌కథ	...	10
రుచి	...	11
అట్టమీది కథ	...	14
కొత్త పుస్తకాలు	...	17
కథ	...	18
బాలనేస్తాలు	...	22
మాటలకోట	...	24

ఇంకా...

స్ఫూర్తి ... 4

ఆ అక్షర స్ఫూర్తితోనే ముమ్మందుకు....

చూద్దామా ... 12

ప్రకృతి అందాల ఒడి ఉత్తరాఖండ్

తెలుసుకుందామా ... 20

నాగరికుల ఆటవిక న్యాయం



ఈవారం మధురం

జూన్ 20 ఆదివారం అనుబంధం పాఠకులకు మధురానుభూతిని అందించింది. ఈ వారం అట్టమీది కథ 'కృత్రిమ అందాలు, ఆనందాలు' అంటూ అసలు సిసలు రూపాన్ని ప్రతి రూపంగా మలచగలిగిన సర్జరీ నిపుణులు నిజంగా ధన్యులు, దైవసమానులు. ఓ మనిషికి అస్తవ్యస్త అవయవాల్ని సరిచేసి అందచందాలను అద్దిన ఈ సర్జరీ అమోఘం. మహాద్భుతం. దీని ద్వారా ఎంతోమంది తమ జీవితాలను ఆనందాల నందనాలుగా తీర్చిదిద్దుకోగలిగి ఎంతో సుఖసంతోషాలతో గుడుపుతున్నారు. హ్యాట్సాఫ్ టు ది సర్జరీ ఆఫ్ డాక్టర్స్. ఈ వారం 'తెలుసుకుందామా'లో పర్వతారోహణ సాహసం.. సరదా... అంటూ ఎన్నో విషయాల్ని అందిస్తూ ఎవరెస్ట్ ఎక్కిన చిన్నోడిని పరిచయం చేసి ఆశ్చర్యపరిచారు. 'ఆలనా! పాలనా!' కవిత ద్వారా నేటి సామాజిక లక్షణాల్ని కళ్ల ముందుంచారు రచయిత. ఆయనకు మా ధన్యవాదాలు. రుచిలో దోసకాయ స్పెషల్స్ బాగున్నాయి.

టి.వి.డి.ఎస్. సీతారామారావు,
విజయవాడ.

సామ్రాజ్య కాంక్ష

జూన్ 20 ఆదివారం సంచికలో 'చరిత్రకు సాక్షి హోచిమిన్ సిటీ విశేషాలు' అలరించాయి. ఇక్కడి సొరంగ మార్గాలు, దక్షిణ వియత్నాం అమెరికన్ బాంబుల దాడి, అమెరికన్ రాయబారి పరారి గురించి చక్కగా వివరించారు. సామ్రాజ్య కాంక్ష ఎంతటి దారుణాలకు పాల్పడుతుందో ఈ వ్యాసం ద్వారా మరోసారి గుర్తుచేసుకున్నాం.

ఆచార్య నూతి నారాయణరావు,
హైదరాబాద్.

అమితంగా ఆకట్టుకుంది

ఈవారం ప్రజాశక్తి ఆదివారం అనుబంధంలో అన్ని శీర్షికలు మా ఇంటిల్లిపాదిని అమితంగా ఆకట్టుకున్నాయి. నవ్వుల్ పువ్వుల్ శీర్షిక కడుపుబ్బా నవ్వించింది. స్ఫూర్తి పేజీలో శివారెడ్డి గారి గురించి, ఆయన సాహిత్యాన్ని గురించి తెలుసుకున్నాం. రుచి పేజీలోని వంటకాలను మేం కూడా చేయడానికి ప్రయత్నిస్తున్నాం. 'తెలుసుకుందామా' లో పర్వతారోహణ ఎంత సరదాగా వుంటుందో అంతే సాహసోపేతంగా వుంటుంది. పర్వతారోహణ చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు చక్కగా తెలిపారు. అట్టమీది కథ ద్వారా ప్లాస్టిక్ సర్జరీ గురించి, అది ఎప్పుడు ప్రారంభమైంది, ఎక్కడ పుట్టింది తదితర విషయాలు తెలుసుకున్నాం. చరిత్రకు సాక్షి హోచిమిన్ సిటీ గురించి సవివరంగా తెలిపినందుకు ధన్యవాదాలు.

కామిడి సతీష్ రెడ్డి,
పరకాల, వరంగల్.

విస్తుపోయాం

జూన్ 20 నాటి స్నేహ సంచికలో అట్టమీది కథ డా॥ విజయ్ గారు ప్లాస్టిక్ సర్జరీ గురించి అందరికీ చక్కని అవగాహన కలుగచేశారు. కొత్త పుస్తకాలు ద్వారా చుక్కపల్లి పిచ్చయ్యగారి రచన వివరాలు అందించడం బాగుంది. బాలనేస్తాలులో చేసేద్దాం, హ్హా.. హ్హా... మాకిష్టమైన అంశాలు. ఉప్పు కొటార్లు దృశ్యాల ద్వారా ఉప్పు తయారీ చిత్రాలు చూడగలిగాం. పర్వతారోహణం గురించి పూసగుచ్చినట్లు వివరించారు. విజ్ఞానవీచికలో వింత ఆహారపు అలవాట్లున్న జీవుల గురించి విశ్లేషించడం గమనార్హం. అక్కున చేర్చుకునే దిండు, ఒంటి కొమ్ము బొమ్మ, సిగరెట్లు ఊది పారేసే బుడతడు అన్ని అంశాలు విస్తుపోయేలా వున్నాయి. సారీ, థ్యాంక్స్, ప్లీజ్ వంటి పదాల ఆవశ్యకతను వికాసం ద్వారా ఆకళింపు చేసుకోగలిగాం. విద్యను ప్రైవేటీకరిస్తే పరిస్థితులు ఎంత భ్రష్టుపడిపోతాయో ఈ పాటికే మేధావి బుర్రలకెక్కే వుంటుంది పాపం.

నేమాన సుభాష్ చంద్రబోస్,
శ్రీకాకుళం.

పహారా పెడతారా!

తెల్సా లో పొగతాగే బుడతడి గురించి చదివి ఔరా! అనుకున్నాం. దోసకాయ స్పెషల్స్ బాగున్నాయి. కృత్రిమ శరీరావయవాలతో సినీనటులు ఏం ఆనందం పొందుతారో వారికే తెలియాలి. మాటలకోట జవాబు పంపిన మొదటి పదిమంది పేర్లు వేసి కోటకు పహారా పెట్టండి.

వాస్తు రామచంద్ర, నెల్లూరు.

'పనివాళ్ల స్వర్గం' బావుంది

ఈ వారం అట్టమీది కథ మాకు బాగా నచ్చింది. అందం అవసరమే కానీ అది మన శరీరాన్ని కష్టపెట్టేలా వుండకూడదు. అంతకన్నా ముఖ్యమైనది ప్రవర్తన. ఒక మనిషికి మంచి ప్రవర్తన, తెలివితేటలు వున్నప్పుడే అందానికి కూడా గుర్తింపు వుంటుంది. అది వదిలేసి అందమంటూ పాకులాడితే ప్రయోజనం వుండదు. 'పనివాళ్ల స్వర్గం' అనే చిన్న కథ చాలా బాగుంది. కూసే గాడిద వచ్చి మేసే గాడిదను చెడగొట్టినట్లుగా పని చేసే వాళ్లను ఎలా చెడగొడతారో ఈ కథలో బాగా చెప్పారు. 'చూద్దామా'లో హోచిమిన్ సిటీ గురించి, గెరిల్లా యుద్ధం జరిగిన ప్రదేశాలు, పరిస్థితుల గురించి చక్కగా వివరించారు. 'తెలుసుకుందామా' శీర్షికలో పర్వతారోహణ గురించి, పర్వతారోహణ చేసేప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి చెప్పడం బాగుంది. సాహసం, సరదానే కాదు అందులో ఎంతో ఆనందం కూడా వుంటుంది. మనం కొద్దిగా కష్టమైన పనిని పూర్తి చేసినప్పుడు కలిగే ఆనందంలో అసంకల్పితంగా వచ్చే మాట 'ఎవరెస్టు శిఖరం ఎక్కినంత సంబరంగా వుంది' అనే కదా. 'వికాసం' లో సారీ ఎందుకు చెప్పాలనే వివరణ బాగుంది.

పాండురంగారావు.ఎం, ప.గో.



★

కథలకు ఆహ్వానం

మన చుట్టూ అనేక సంఘటనలు జరుగుతుంటాయి. వీటిలో ఎన్నో సంఘటనలు మనసును మెలిపెడుతుంటాయి. అవి సామాజికమైనవి కావచ్చు. ఆర్థికమైనవి కావచ్చు. మరేవైనా కావచ్చు. వాటిని ప్రతిబింబించే... బాధితులను చైతన్యపరిచే... సామాజిక స్పృహ కలిగించే... కథలను మాకు పంపండి. ప్రచురిస్తాం. ఆకర్షణీయమైన పారితోషికం వుంటుంది. అయితే తెల్లకాగితం మీద ఒకవైపు మాత్రమే రాయాలి. రాతలో ఏడు కాగితాలకు మించకూడదని మనవి.

మా చిరునామా:
కథ శీర్షికకు, ఆదివారం అనుబంధం, ప్రజాశక్తి, మోటూరు హనుమంతరావు భవన్, 21/1, ఆజామాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాదు.

నవ్వుల్ - పువ్వుల్

వినిపించుకోవట్లా

పేషెంట్: డాక్టర్! ఎవ్వరూ నా మాట వినిపించుకోవట్లేదు.
డాక్టర్: నెక్స్ట్
పేషెంట్: అయ్యో మీరు కూడానా డాక్టర్...

గోలీ

(ఓ పొడవాటి వ్యక్తి కమలాపళ్లు కొనడానికి వెళతాడు)
పొ.వ్యక్తి: డజన్ ఎంత?
అమ్మేవాడు: 80 రూపాయలు సార్.
పొ.వ్యక్తి: గోలీల కంటే కొంచెం పెద్దగా వున్నాయి అంత రేటా?
అమ్మేవాడు: మీ ఎత్తుకి ఫుట్‌బాల్ కూడా గోలీలాగే కన్పిస్తుంది సార్.

ఏం బాలేదు?

టీచర్: రవీ! రెండు రెళ్ల నాలుగు. మరి నాలుగు నాలుగులు ఎంత?
రవి: ఇది ఏం బాలేదు టీచర్. సులభమైనవి ఎప్పుడూ అడగరు. అన్నీ కష్టమైనవే అడుగుతారే.

అసలైన సంతోషం

రాజు: (స్నేహితుడితో) 8 లక్షల రూపాయల డబ్బులున్న వ్యక్తి సంతోషంగా వుంటాడా? 8 మంది పిల్లలున్న వ్యక్తి సంతోషంగా వుంటాడా?
హరి: 8 మంది పిల్లలున్న తండ్రే సంతోషంగా వుంటాడు. అతను మరి పిల్లలు కావాలనుకోడు కదా!

పేరు తెలుసు

డాక్టర్: ఆ యాక్సిడెంట్ పేషెంట్ పేరేంటో అడుగు. అతని కుటుంబానికి విషయం చెప్పొచ్చు.
(కాసేపటి తర్వాత)
నర్స్: తన పేరు తన కుటుంబసభ్యులకు తెల్సట. చెప్పనంటున్నాడు డాక్టర్.



జంతువుల డాక్టర్

వనజ : మా కుక్కకు జబ్బు చేసింది. ఒక జంతువుల డాక్టర్ పేరు చెప్తారా డాక్టర్?
డాక్టర్: సారీ తల్లీ. నాకు తెల్సిన డాక్టర్లంతా మనుషులే. జంతువులు లేవు.

ఫ్లాష్ లైట్

రాము: మన దగ్గర ఫ్లాష్ లైట్ వుంటే మొసలి మనల్ని ఏమీ చేయలేదా?
భీము: అవును. నువ్వు ఆ ఫ్లాష్‌లైట్‌ను పట్టుకొని ఎంత వేగంగా పరిగెడతావనే దానిమీద అదంతా ఆధారపడివుంటుంది.

తేడా

టీచర్: శ్యామ్! ఒక ఎకరానికి రెండు ఎకరాలకు మధ్య తేడా ఏంటి?
శ్యామ్: రెంటికీ మధ్య గట్టు వుంటుంది టీచర్.

ఆటలొద్దు

తల్లి సింహం: (బుల్లి సింహంతో) చిన్నారీ ఏం చేస్తున్నావమ్మా?
బుల్లి సింహం: నేనూ చెట్టు చుట్టూ తిరుగుతూ వేటగాణ్ణి తరుముతున్నానమ్మా.
తల్లిసింహం: నీకు ఎన్నిసార్లు చెప్పాను. తినేదానితో ఆడుకోవద్దని.

చచ్చినట్టా! బతికినట్టా!!

పేషెంట్: డాక్టర్! ఒక రోగి బుర్ర పనిచేయడం మానేసిందనుకో. అతను చనిపోయినట్టేనా?
డాక్టర్: అలాంటి చచ్చు పుచ్చు ప్రశ్నలు నన్నడుగుతున్నావేంటి? ఇంతకీ నువ్వు బతికే వున్నావా? లేక బకెట్ తన్నేశావా?

-కె.చరిత

జోక్స్ బాగా వేస్తారా? మరైతే ఆలస్యం ఎందుకు! కార్డు మీద రాసి పంపండి. పాఠకులను కడుపుబ్బ నవ్వించండి. మా చిరునామా:
స్నేహ, ప్రజాశక్తి దినపత్రిక, ఎం.హెచ్.భవన్, ప్లాట్‌నెం.21/1, ఆజామాబాద్, ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాద్

స్ఫూర్తి



- బండారు రవికుమార్,
సి.పి.ఎం. రాష్ట్ర కమిటి సభ్యులు.



ఆ అక్షర స్ఫూర్తితోనే మున్ముందుకు...

ఇంట్లో చిన్నప్పటినుంచి రాజకీయ వాతావరణం వుండేది. అందువల్లేనేమో 'సోవియట్ భూమి, చైనా పిక్టోరియల్' వంటి పుస్తకాలు నాకు అందేవి. అందులో కథలు నాకు బాగా నచ్చేవి. ఇది మరీ చిన్నతనంలో. కాస్త పెద్దయ్యాక నాన్నగారి లైబ్రరీలో పుస్తకాలు చదవడం మొదలెట్టా. అందులో విప్లవకారులు, మహానాయకుల జీవితచరిత్రలు, నవలలు (రక్తాశ్రువులు, దేశం పిలిచింది, ప్రజాసేవలో నా అనుభవాలు...) ఇష్టపడేవాణ్ణి. నేను ఆరవ తరగతిలో వున్నప్పుడు చదివిన 'రోజన్‌బర్గులు' కూడా నన్నెంతగానో ప్రభావితం చేసింది. చాలా విచిత్రమైన పరిస్థితుల్లో ఆ పుస్తకం చదివాను. నాన్నగారు 'రోజన్‌బర్గులు' గురించి చెప్పి 'ఇది చాలా చిన్న పుస్తకం. చదువు' అన్నారు. అయితే 1975-76లో ఎమర్జెన్సీ సమయంలో ఆయన 16 నెలల పాటు యు.జిలో వుండి భద్రాచలం డివిజన్ పార్టీని నడిపారు. అన్ని రోజులు కనిపించకపోయేసరికి ఆయన చెప్పిన ఆ పుస్తకం తీసి చదివాను. మోటూరు హనుమంతరావుగారు అనువదించారు. నవలలోని రోజన్‌బర్గ్ దంపతులు పడ్డ కష్టాలు, వారిని కమ్యూనిస్టు పార్టీ తొత్తులని కరెంటు కుర్చీలో కూర్చోబెట్టి క్రూరంగా చంపివేసిన తీరు నన్ను కదిలించాయి. 'ఇంతకన్నా పెద్ద కష్టాలేం వుంటాయి. వాళ్లతో పోల్చుకుంటే మనమెంత?' అనిపించింది నాకు. నేను చదివిన అన్ని పుస్తకాలు ఒక ఎత్తయితే "కామ్రేడ్ సుందరయ్యకు అరుణాంజలి" పుస్తకం ఒకటి ఒక ఎత్తు. పూర్తికాలం కార్యకర్తగా నా వ్యక్తిత్వాన్ని రూపుదిద్దుకునేందుకు స్ఫూర్తినిచ్చింది. దీన్ని మా నాన్నగారు నా చేతికిచ్చారు. ఆ దృశ్యం ఇప్పటికీ నాకళ్లముందు కదలాడుతుంటుంది. అప్పుడాయన చెప్పిన మాట నేటికీ నా చెవుల్లో మార్మోగుతూనే వుంది. "ఇందులో కామ్రేడ్ పి.ఎస్ గురించిన వ్యాసాలున్నాయి. అంతేకాదు ఆయన జీవితం నుంచి స్ఫూర్తి పొందే అంశాలెన్నో వున్నాయి. చదువు" అన్నారు. కామ్రేడ్ పి.ఎస్‌తో నాకున్న పరిచయం చాలా తక్కువ. అయితేనేం అంతా నా మనసులో ముద్రపడిపోయింది. ఒక సంఘటనను మాత్రం తప్పనిసరిగా ఇక్కడ గుర్తు చేసుకోవాలి. 1982 డిసెంబర్‌లో ఎన్నికల ప్రచారం సందర్భంగా పి.ఎస్ భద్రాచలం వచ్చారు. మేం అప్పుడు విద్యార్థిసంఘంలో వున్నాం. ఆయన మీదున్న అభిమానంతో మేమంతా 'రెడ్ శాల్యూట్ సుందరయ్య' అంటూ పెద్దగా నినాదాలిచ్చాం. తర్వాత ఆయన ఉపన్యసించేటప్పుడు "ఈ సుందరయ్య చనిపోయేవరకు పార్టీలోనే వుంటే చెప్పాలి రెడ్‌శాల్యూట్. అంతేకాదు. నాతో సహా బ్రతికున్న ఏ నాయకుడికి రెడ్ శాల్యూట్ చెప్పనక్కర్లేదు" అన్నారు. ఇంత పెద్ద నాయకుడు ఆయనే అలా అంటే ఇంక మనం ఎంత? అనుకున్నాం.

1985 మే నెలలో కామ్రేడ్ సుందరయ్యగారు అస్తమించిన తర్వాత పెద్దలు అనేకమంది రాసిన వ్యాసాలతో కూర్చిన ఈ పుస్తకంలో ప్రత్యేకించి సి.పి.ఎం. అఖిల భారత, రాష్ట్ర నాయకులు రాసిన అనుభవాలు అమూల్యమైనవి. అదే సంవత్సరం నవంబర్ నెలలో భద్రాచలం డివిజన్‌లో ఉద్యమానికి చాలా పెద్ద ఎదురు దెబ్బలు తగిలాయి. డివిజన్ ఉద్యమ నిర్మాతల్లో ప్రముఖులుగా, గిరిజనోద్యమ నాయకుడుగా వున్న కామ్రేడ్ బండారు చంద్రరావు (మా నాన్న గారు), చింతూరు ప్రాంత పార్టీ యువనేత కామ్రేడ్ బత్తుల భీష్మారావు గారిని పీపుల్స్‌వార్ గూండాలు కాంగ్రెస్ నాయకుల సహకారంతో దట్టమైన అటవీ ప్రాంతంలో కిరాతకంగా చంపారు. గిరిజన ప్రజల్లో, పార్టీ కార్యకర్తల్లో ఈ ఘటన ఉద్యమం కోసం మరింత అంకితమయ్యేలా ప్రతీకార జ్వాలను రగిలించి, పట్టుదలను పెంచింది. అదే సంవత్సరం డిగ్రీ విద్యార్థిగా వున్న నేను కొద్ది రోజులకే విద్యార్థి సంఘం (ఎస్ఎఫ్ఐ) డివిజన్ కార్యదర్శిగా కూడా ఎన్నికయ్యాను.

ప్రజాశక్తి దినపత్రికలో చదివిన వ్యాసాలే అయినా ఒక సంపుటంగా కూర్చి వున్న ఈ పుస్తకం నేను అనేక సందర్భాల్లో స్ఫూర్తి పొందటానికి ఉపయోగపడింది. సుందరయ్య గారి అంతిమ యాత్రకు వచ్చిన అశేష జనం, భద్రాచలం, చింతూరుల్లో చంద్రరావు, భీష్మారావు గార్ల అంతిమ యాత్రల్లో, సంస్మరణ సభల్లో పాల్గొన్న వేలాది జనం - మార్క్స్ చెప్పినట్లుగా "మహోన్నతమైన ప్రజానీకం అశ్రుతర్పణతో వారి చితాభస్మం పునీతం అయిన" తీరు నన్ను బాగా

నేను చదివిన అన్ని పుస్తకాలు ఒక ఎత్తయితే "కామ్రేడ్ సుందరయ్యకు అరుణాంజలి" పుస్తకం ఒకటి ఒక ఎత్తు. పూర్తికాలం కార్యకర్తగా నా వ్యక్తిత్వాన్ని రూపుదిద్దుకునేందుకు స్ఫూర్తినిచ్చింది. దీన్ని మా నాన్నగారు నా చేతికిచ్చారు. ఆ దృశ్యం ఇప్పటికీ నాకళ్లముందు కదలాడుతుంటుంది. అప్పుడాయన చెప్పిన మాట నేటికీ నా చెవుల్లో మార్మోగుతూనే వుంది. "ఇందులో కామ్రేడ్ పి.ఎస్ గురించిన వ్యాసాలున్నాయి. అంతేకాదు ఆయన జీవితం నుంచి స్ఫూర్తి పొందే అంశాలెన్నో వున్నాయి. చదువు" అన్నారు. కామ్రేడ్ పి.ఎస్‌తో నాకున్న పరిచయం చాలా తక్కువ. అయితేనేం అంతా నా మనసులో ముద్రపడిపోయింది. ఒక సంఘటనను మాత్రం తప్పనిసరిగా ఇక్కడ గుర్తు చేసుకోవాలి. 1982 డిసెంబర్‌లో ఎన్నికల ప్రచారం సందర్భంగా పి.ఎస్ భద్రాచలం వచ్చారు. మేం అప్పుడు విద్యార్థిసంఘంలో వున్నాం. ఆయన మీదున్న అభిమానంతో మేమంతా 'రెడ్ శాల్యూట్ సుందరయ్య' అంటూ పెద్దగా నినాదాలిచ్చాం. తర్వాత ఆయన ఉపన్యసించేటప్పుడు "ఈ సుందరయ్య చనిపోయేవరకు పార్టీలోనే వుంటే చెప్పాలి రెడ్‌శాల్యూట్. అంతేకాదు. నాతో సహా బ్రతికున్న ఏ నాయకుడికి రెడ్ శాల్యూట్ చెప్పనక్కర్లేదు" అన్నారు. ఇంత పెద్ద నాయకుడు ఆయనే అలా అంటే ఇంక మనం ఎంత? అనుకున్నాం.

ప్రభావితం చేసింది. రాష్ట్రంలో సుందరయ్య మరణంతో సి.పి.ఎం. పని అయిపోయిందన్న పార్టీ వ్యతిరేకుల ప్రచారంలాగానే భద్రాచలం డివిజన్‌లో కూడా నాయకుల హత్యలతో సి.పి.ఎం. ఇక మిగలదు అని ప్రచారం చేశారు. కానీ ప్రజలు, కార్యకర్తలు వారి కలలను కల్లలను చేశారు. "నేను సైతం ప్రపంచాగ్నికి" అని శ్రీశ్రీ అన్నట్లుగా తరతమస్థాయిల్లో ముందుకు వచ్చారు.

ఈ పుస్తకంలో సుందరయ్య గారి గురించి నాయకులు రాసిన దానిలో నేను స్ఫూర్తిగా తీసుకున్న విషయాలు, ప్రత్యక్షంగా భద్రాచలం అమరవీరుల వద్ద గమనించిన విషయాలు కలిపి చూస్తే ప్రజలను, కార్యకర్తలను ప్రేమించడం, ఉద్యమ అవసరాలకు అనుగుణంగా కేడర్‌ను తయారుచేయడం, నాయకులుగా అభివృద్ధి చేయడం. ఈ విషయంలో విద్యార్థి, యువజన, వ్యవసాయ కార్మిక, ఇతర రంగాల్లో పనిచేసిన సందర్భాల్లో నాకు ఉపయోగపడింది. కార్యకర్తలపై వ్యక్తిగత శ్రద్ధ, వారిని బంగారం కంటే ఎంతో విలువైనవారిగా చూడాలనే ధోరణి ఆచరణలో అలవడటం ద్వారానే అన్ని రంగాలకు, ప్రాంతాలకు అవసరమైన కేడర్‌ను సృష్టించుకోవడం ద్వారానే ఉద్యమాన్ని నిలబెట్టుకోవడం, విస్తరించడం సాధ్యమని రుజువయ్యింది. అలాగే ఇందులో పి.ఎస్. గురించి ఎల్.బి.జి. గారి వ్యాసంలో ఎందరో నాయకులను తీర్చిదిద్దిన సుందరయ్యగారు తాను అభివృద్ధి చేయడంలో శ్రద్ధ చూపిన వారిలో ఎవరైనా అన్యవర్గ ధోరణులకు గురై విప్లవోద్యమానికి నష్టం చేయడానికి పూనుకున్న ఓంకార్ గారి ఉదంతంలో ఆయన నిర్దాక్షిణ్యంగా వ్యవహరించడం, ఆగ్రహంతో కంపించిపోవడం పేర్కొన్నారు. నిఖార్సయిన విప్లవ ప్రమాణాలతో కూడిన పార్టీని నిర్మించాలంటే అన్యవర్గ ధోరణులపై కఠినంగా వ్యవహరించాలని పి.ఎస్. రుజువు చేశారన్నారు. "విప్లవకారుడు సమాజంలోని అన్ని రుగ్మతలను, దాని సంస్కృతినీ, కులాలను, మతాలను, దాని గత చరిత్ర నుండి సంక్రమించిన తత్వశాస్త్రాన్ని ఎదిరించకపోతే, వాటన్నింటినీ పూర్తిగా వ్యతిరేకించకపోతే ఆయన పూర్తి విప్లవకారుడు కాజాలడు. పార్టీ పంథాకు హృదయపూర్వకంగా అంకితమవడం, నిరాడంబర జీవితం, పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉండటం – ఈ లక్షణాలన్నింటి సంగమంగానే పి.ఎస్. సంపూర్ణంగా ఒక ప్రముఖ విప్లవ నాయకుడు కాగలిగారు. విప్లవ సిద్ధాంతం సామాన్య మానవుని ఆయుధంగా మారినపుడు సామాన్య మానవుల నుంచే వీరులు ఉద్భవిస్తారు. వీరిలో నీవు గుణాత్మక మార్పును చూసేటంతవరకు వారు పీడిత ప్రజలు మాత్రమే" అంటూ బి.టి.ఆర్. ఇచ్చిన సందేశం ఈ పుస్తకంలోనిదే.

కామ్రేడ్ మోటూరు హనుమంతరావు గారి వ్యాసంలో జీవితం గురించి విద్యార్థి దశలో కారల్ మార్క్స్, మరో రష్యన్ రచయిత చెప్పిన విషయాలను పేర్కొన్నారు. "ఉమ్మడి ప్రయోజనం కొరకు పాటుపడాలన్న మహత్తర భావాలు కలవారినే గొప్పవాళ్ళనుగా చరిత్ర పరిగణించింది. అత్యధిక సంఖ్యాకులకు ఆనందాన్ని చేకూర్చినవాడే ఆనందమయుడు కాగలడని అనుభవం చాటింది. జీవకోటిలో మానవ జీవితం ఉత్తమమైంది. మానవుడికి ఆలోచనాశక్తి ఉన్నది. నాకూ ఆ శక్తి ఉన్నందుకు పీడిత ప్రజల విముక్తి అన్న గొప్ప ఆశయం కోసం పోరాడానని, ఎక్కువ మంది ప్రజల సుఖ సంతోషాల కోసం పాటుపడ్డానని జీవితపు చివరి దశలో గుండెమీద చేయి వేసుకొని చెప్పగలవారే ధన్యజీవులు కాగలరు" అని ఉటంకించారు. ఈ స్ఫూర్తితోనే నాలాంటి అనేకమంది యువతీ యువకులు పూర్తికాలం కార్యకర్తలుగా జీవితాన్ని పార్టీకి అంకితం చేయడానికి ముందుకు వచ్చారనిపిస్తుంది.

నండూరి ప్రసాదరావు గారి వ్యాసంలో "100 మంది పడకకుర్చీ రాజకీయవాదులకంటే ఒక హోల్‌టైమ్ విప్లవకారుడు పార్టీ నిర్మాణానికి ఎక్కువ అవసరమని" లెనిన్ చెప్పిన విప్లవ నిర్మాణ సూత్రాన్ని సుందరయ్య గారు అమలుపరచిన తీరు గురించి ప్రస్తావించారు. నిరంతరం పూర్తికాలం కార్యకర్తల రిక్రూట్‌మెంట్ పట్ల ఉండాల్సిన దృష్టి గురించి మనకు తెలియజేస్తుంది.

ఇ.ఎం.ఎస్. వ్యాసంలో తమలోని ప్రతిభను, లోపాలను సుందరయ్య ఎలా అంచనాకట్టి వివిధస్థాయిల్లో ఎ.కె.గోపాలన్, కృష్ణపిళ్లై, కె.పి.ఆర్. గోపాలన్, ఎ.వి.కున్హాంబు, తనను ఎలా వినియోగించుకోగలిగారో చెప్పారు. ప్రతిభ, సామర్థ్యాలలో కామ్రేడ్ల మధ్య తేడాలుంటాయనీ, ఒకరిస్థానంలోకి వచ్చే మరో కామ్రేడ్ పూర్తిగా అదేస్థాయిలో పనిచేయాలని లేదని చెప్పిన విషయం కేడర్ పనిని అంచనా కట్టేటప్పుడు ఎంతగానో ఉపయోగపడింది.

మాకినేని బసవపున్నయ్య గారు పి.ఎస్.లోని మానవతా వాదం తన మనస్సును ఎలా చూరగొన్నదో రాశారు. అంతేకాక అన్ని రకాల దోపిడీల నుండి, వర్గ బానిసత్వం నుండి ప్రజలను విముక్తిచేసే ఆశయానికి కట్టుబడినవారు గనుక కమ్యూనిస్టులు స్వభావరీత్యానే మానవతావాదులుగా పేర్కొనడం మన సిద్ధాంత విశిష్టతపట్ల విశ్వాసాన్ని రెట్టింపు చేస్తుంది.

కామ్రేడ్ జ్యోతిబసు పి.ఎస్. గురించి చెబుతూ పార్టీ సి.సి.లో ఏదైనా కీలకాంశంపై అభిప్రాయ బేధాలొచ్చినపుడు అంకితభావం గల కమ్యూనిస్టుగా నిర్ణయాన్ని అంగీకరించి దాని ప్రకారం పనిచేసేవారని పేర్కొన్నారు. ఆయన అస్తమయంతో ఏర్పడిన పెద్ద నష్టాన్ని

ఈ పుస్తకంలో సుందరయ్య గారి గురించి నాయకులు రాసిన దానిలో నేను స్ఫూర్తిగా తీసుకున్న విషయాలు, ప్రత్యక్షంగా భద్రాచలం అమరవీరుల వద్ద గమనించిన విషయాలు కలిపి చూస్తే ప్రజలను, కార్యకర్తలను ప్రేమించడం, ఉద్యమ అవసరాలకు అనుగుణంగా కేడర్‌ను తయారుచేయడం, నాయకులుగా అభివృద్ధి చేయడం. ఈ విషయంలో విద్యార్థి, యువజన, వ్యవసాయ కార్మిక, ఇతర రంగాల్లో పనిచేసిన సందర్భాల్లో నాకు ఉపయోగపడింది. కార్యకర్తలపై వ్యక్తిగత శ్రద్ధ, వారిని బంగారం కంటే ఎంతో విలువైనవారిగా చూడాలనే ధోరణి ఆచరణలో అలవడటం ద్వారానే అన్ని రంగాలకు, ప్రాంతాలకు అవసరమైన కేడర్‌ను సృష్టించుకోవడం ద్వారానే ఉద్యమాన్ని నిలబెట్టుకోవడం, విస్తరించడం సాధ్యమని రుజువయ్యింది.

పూడ్చుకోవడానికి వున్న ఒకే మార్గం ఆయన ఏ సిద్ధాంతం కోసమైతే పోరాడారో ఆ పోరాటాన్ని ముందుకు తీసుకుపోవడమే అన్నారు.

పూర్తికాలం కార్యకర్తలుగా చివరిదాకా నిలదొక్కుకొని పనిచేయాలంటే సుందరయ్య ఆచరించి చూపించిన విషయాలు ఈ పుస్తకం ద్వారా నాలాంటి యువకులకు స్ఫూర్తిగా నిలిచాయని చెప్పవచ్చు. పిల్లలు పుట్టకుండా కుటుంబ నియంత్రణ చేసుకోవడం అనే దాన్నుండి ఒక బిడ్డతోనే పరిమితమవడం, జీవిత భాగస్వామిని ఎంపిక చేసుకొనేటపుడు కూడా మన ఆశయాల్లో, అవగాహనలో కూడా భాగస్వామిగా ఉండేలా చూసుకోవడం ఎంతో అవసరమనేది పి.ఎస్. లాంటి ప్రజా నాయకుల నుంచి స్వీకరించవచ్చు. అంతేకాదు... వీరి జీవితాలు ఎప్పటికీ ఆదర్శప్రాయంగా నిలుస్తాయి. ★

ఎవరూ మరిచిపోలేదు

నిన్ను
మరిచిపోలేదు!
నువ్వు
బహూకరించిన సముద్రాన్ని
కాగితం మడతల్లో పెట్టాను
నిన్ను
కలవర పరచిన అశ్రువును
అక్షరాల్లో దాచివుంచాను
కరిగిపోని
నీ కలల విలువల సాక్షిగా
కొత్త దృశ్యాలకు రెక్కలిచ్చాను

అల వెంట అలలుగా
కెరటం వెంట కెరటాలుగా
వాక్యం వెంట అలజడిగా
సుడిగాలిని మంత్రించాను
పక్షి ఎగిరినపుడు
వినిపించే గీతంలాగా
పువ్వు విరిసినపుడు
కురిసే పరిమళంలాగా
దారి వెంట దారిని కలిసి



చౌరస్తాలో కూడిన
జాతర సందడి చేశాను

కవిత్వం రాయడం
నాకు వేడుక కాదు!
నేను కోరి తీసుకున్న
ఒక బాధ్యత!

రేపటి కోసం
నా ఊపిరిని కూర్చి
రహస్య ద్వారాలకు
తోరణాలు కట్టాను

నిన్ను
మరిచిపోలేదు!
చెదిరిపోయిన ముక్కల్ని చేర్చి
అద్దాన్ని అతికిస్తున్నాను
ఆకాశం ప్రతిబింబించి
నువ్వు కనిపిస్తావని!

- ఆశారాజు

కార్పొరేట్ కలలు

జీవితమంటే మేధస్సుని
పరాయివాడి పంచన తాకట్టు పెట్టి
వాడి మోచేతి నీళ్లు తాగడమే అని
భ్రమించే వాళ్ల కళ్లనిండా కార్పొరేట్ కలలే!
వాళ్ల దృష్టెప్పుడూ వాడు
ఎరగా వేసే డాలర్ రాసుల వైపే!
ఉదయించబోయే కలల పంట కోసం
ఆశల సౌధాన్ని నిర్మించే అలుపెరగని
శ్రామికులు వాళ్లు
పరాయిదేశంపై మోజుని పెంచే
పాఠశాలల కోసం!
డాలర్ల విలువని చెప్పే చదువుల కోసం
అమ్మ పాలు తాగే వయసు నుంచే
ఐ.ఐ.టి శిక్షణ నిచ్చే ఖార్ఖానాల కోసం!
వాడు విస్తరించే వ్యాపారపు సామ్రాజ్యంలో
దాస్యం చేసే కూలీలనుత్పత్తి చేసే
కర్మాగారాల కోసం!!
పసితనం వీడని మెదళ్లకు
వ్యక్తిత్వ వికాసాన్ని నేర్పే నిపుణుల కోసం
అన్వేషించే నిరంతరాన్వేషకులు వాళ్లు!!
వాడిప్పుడు పుడుతూనే పద్మవ్యూహంలోకి
ప్రవేశించే అభిమన్యుడు!!

- కడెం శ్రీ లక్ష్మీ ప్రశాంతి



అతీత క్షణం

నన్ను నేను కొల్లగొట్టి
కూల్చేసి, మరీ కొత్తగా
పునర్నిర్మించుకుంటున్నా!
నేను నిలువెల్లా శిథిలమైనాను
నాలో పగుళ్ల బీటలు వారి
మర్రిమొక్కలు నాలో నాటుకుని
నన్ను ఫెళ్లలు ఫెళ్లలుగా విరిచేసి
నన్ను నిలువునా కూల్చే ప్రయత్నం చేసింది!
ఏ నీతిమాలిన పరాగస్థితో
ఏ క్షణం నేను పోగొట్టుకున్న దశో
నాలో విషపు మొక్క నాటుకుని
ఇప్పుడు మహావృక్షమయి
నన్నే కూల్చే శక్తి సామర్థ్యం పొందింది!
ఒక నాగరికత
ఒక చరిత్ర శిథిలావస్థకి చేరినట్లు
నన్ను నేను పరాజయం పొందే
అతీత క్షణం, క్షణం క్షణం ప్రదక్షిణ
చేస్తుండటం
ఇక నేను సహించలేకపోయాను
అందుకే నన్ను నేను కూల్చుకుని
పునఃప్రతిష్ఠ చేసుకుంటున్నా
నన్ను నేను నిర్మించుకునే ఈ నూతన దర్బారే
సాహిత్య సభలతో
రాజభోగాలతో అలరారుతుంది, స్వచ్ఛమైన
సెలపరులా
పచ్చని పైర్లతో విరాజిల్లుతుంది!

- మహమ్మద్ ఖాన్

245 చొక్కాలు

ఇతగాడి పేరు క్రనోస్లావ్. ఈయనగారికి ఒకటే పని. అదేంటంటే... ఏం చేస్తే గిన్నిస్ రికార్డ్ సృష్టిస్తాం? అని ఆలోచించడం. దాన్ని ఆచరించి ప్రపంచ రికార్డు బద్దలు కొట్టడం. అలా ఏవోవో తమాషా పనులు చేసేసి ఇప్పటికే 10సార్లు గిన్నిస్ బుక్ ఎక్కేశాడు. ఇది పదకొండవ సారన్నమాట. మరి ఆమాత్రం టెన్షన్ పెట్టాలనే ఈసారి అతనేం చేశాడో చెప్పకుండా కాసింత ఆలస్యం చేస్తున్నాం. ఇంతకీ అతను చేసిన ఫీట్ ఏంటనుకుంటున్నారు? చొక్కా మీద చొక్కా వేసుకోవడమే. దీన్దేముంది? ఎవరైనా చేసేయొచ్చు అనుకుంటున్నారా. అదంత వీజీ కాదు బాస్. ఎందుకంటే అతను వేసుకున్నది అక్షరాలా...కాదు కాదు అంకెలారా .... 245 చొక్కాలు. అదిగో బొమ్మలో చూపించినట్టు ఇందుకు ఇద్దరు మిత్రుల సాయం మాత్రం తీసుకున్నాడు. వారు అలా అందిస్తూ వుంటే వీరు ఇలా వేసుకుంటూ వున్నారు. మరో తమాషా చెప్పాలండోయ్. మొన్నటి వరకు ఈ రికార్డు మరో వ్యక్తి పేరు మీద వుండేది. ఆ పెద్ద మనిషి 238 టీ షర్టులు వేసుకున్నాడు. ఇప్పుడు క్రనోస్లావ్ అతనికంటే 13 చొక్కాలు ఎక్కువ వేసుకొని ఆ రికార్డు తిరగరాశాడన్నమాట.





కరములే కరవాయె

ఒక్కోసారి ఒక్కొక్కర్ని చూస్తే మనసంతా బరువెక్కిపోతుంది. అయ్యో తనకు ఆ లోపం లేకపోతే ఎంత బావుండు అనిపిస్తుంది. ఈ ఫొటోలో కన్పించే బాబుని చూస్తుంటే కూడా అదే ఫీలింగ్. చక్కగా, ముద్దుగా వున్న పిల్లాడికి ఆ ఒక్కటే లోపం. పుట్టుకతోనే చేతులు లేవు. కాళ్లలో కూడా ఒకటి బలహీనంగా వుంది. దాంతో సక్రమంగా వున్న ఒక కాలితోనే కొన్ని అత్యవసరమైన పనులు చేయడం నేర్చుకున్నాడు. కాలితోనే తింటాడు. కంప్యూటర్ ఆడుకుంటాడు. ఇంతకీ ఈ బాబు పేరు చెప్పనేలేదు కదూ. అలి గ్రార్. జోర్డాన్ వాసి. ఈ వైకల్యానికి కారణం జన్యుపరమైన లోపమేనని వైద్యులు చెప్తున్నారు. మనకు నెట్ సముద్రంలో ఈ చిన్నారి గురించి ఇంతకంటే వివరాలు తెలీలా! మరి కుటుంబ నేపథ్యం ఏంటో? ఆర్థిక పరిస్థితి ఏంటో? ప్రభుత్వమే వాడికి కృత్రిమ చేతులు వంటివి ఏవైనా అమర్చితే బావుండు. వాడి బతుకు వాడు బతుకుతాడు.

తెల్సా!

అతి పెద్ద వృషభం

వావ్! ఏంటి ఇంత పెద్ద ఎద్దా! ఇంతకీ ఎక్కడిదీ వృషభము? ఎంత బరువుంటుంది? అని ప్రశ్నల మీద ప్రశ్నలు సంధించకండి. అంత ఆసక్తికరమైన అంశాలను వెంటనే చెప్పేస్తే ఏం బావుంటుంది? అందుకే నిదానంగా...నిమ్మళంగా... విషయంలోకెళదాం. ప్రపంచంలోకెల్లా అతి పెద్ద ఎద్దుగా రికార్డులకెక్కిన దీని పేరు ఫీల్డ్ మార్షల్. బ్రిటన్‌లో పుట్టింది. వయసు ఎనిమిది సంవత్సరాలు. ఏడాది క్రితం బరువు చూసినప్పుడు సింపుల్‌గా 1670 కేజీల బరువుంది. దీనికి ఓట్లు, బార్లీ, బంగాళదుంపలంటే మహా ఇష్టం. దీన్ని చూడ్డానికి వచ్చే సందర్శకులకేం కొదవలేదు. రెండు పౌండ్లు కట్టి మరీ చూస్తారు.





మలేషియాలో నాగ గుడి

మన దేశంలో పాములను పూజించడం, కొలవడం చూస్తుంటాం. మనం ఆరాధించే పుట్టల సంగతి సరేసరి. ఇవికాక గుళ్లల్లో సంగతి మనం ప్రత్యేకంగా చెప్పకోవాలి. రాతితో చెక్కిన పాము శిల్పాలను కొంతమంది భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తుంటారు. అయితే మలేషియాలోని పెనాంగ్ దీవిలో కూడా ఒక నాగ గుడి వుంది. అంటే మనలాగే అక్కడ కూడా పాములను పూజిస్తారన్నమాట. మానవుడు తనకంటే బలమైన ప్రకృతిని, అందులోని జీవులను పూజించడం ఈనాటిదా! ఇక్కడిదా!!

సినిమా కబుర్లు

సామాజిక దర్పణాలు ఎర్ర సినిమాలు



ప్రజలను మేల్కొలిపేది, జాగృతి పరిచేది, ప్రజల సమస్యలకు అద్దం పట్టేది, సమాజ స్థితిగతులకు తార్కాణంగా నిలిచేది సినిమా. కానీ సినిమాలన్నీ వేరు... ఎర్ర సినిమా వేరు. అందుకే ఎర్ర సినిమా అంటే ప్రజలకు ఉత్తేజం, పాలకుల్లో నిస్తేజం. ఎరుపు అంటేనే గెలుపుగా భావిస్తారు. కాబట్టే ఎర్రసినిమాల్లో పోరు కనిపిస్తుంది. చివరకు గెలుపు వినిపిస్తుంది. ప్రజలను కష్టనష్టాలకు గురిచేసే పాలకులపైనా, పీడిత జనాలను పీడించే పెత్తందారులపైనా ఎర్రసినిమా ఎప్పుడూ గురిపెడుతుంది. ఎర్రసినిమా రూపొందుతున్నా, విడుదలవుతున్నా, విజయవంతంగా నడుస్తున్నా అది పీడిత ప్రజల విజయంగానే ఆ సినిమా నిర్మాతలు భావిస్తారు.

- బాసు

సినిమా ఆవిర్భవించిన కాలం నుండి పెత్తందార్ల గుత్తాధిపత్యంపై, పీడిత ప్రజల సమస్యలపై సినిమాలు రూపొందుతున్నా అవన్నీ కొంత కమర్షియల్ హంగును జోడించుకుని రూపొందేవి. కాబట్టి ఆరోజుల్లో అవి సామాజిక చైతన్య చిత్రాలుగా పిలవబడ్డాయే తప్ప ఎర్రసినిమాలుగా కాదు. దాదాపు 70వ దశకం వరకు అన్ని సినిమాల్లోనూ ఏదో ఒక ప్రజా సమస్య సినిమాల్లో కనిపిస్తూ వచ్చింది. దానిపై చైతన్యవంతమైన పాటలు వచ్చేవి. ఆ తదుపరి చిత్రాలు కుటుంబనేపథ్యంలోకి మారడంతో, సమస్యలను హైలెట్ చేసి కేవలం అదే సమస్యపైనే సినిమా అంతా నడిచేలా రావడం మొదలైంది. అప్పటి నుండి ఇలాంటి చిత్రాలకు ఎర్రముద్ర పడింది.

'పెద్ద మనుషులు, పేదలబతుకులు, మట్టి మనుషులు, మాభూమి, రోజులు మారాయి, భూమికోసం, దాసి, ఈ చరిత్ర ఏ సిరాతో, ఈ చదువులు మాకొద్దు, విప్లవశంఖం, నేటి భారతం, ఇదాలోకం, అర్ధరాత్రి స్వాతంత్ర్యం, చీమలదండు, ఎర్రసైన్యం' వంటి ఎన్నో సినిమాలు ప్రత్యేకంగా సమస్యల ఇతి వృత్తంతో మొదలై సమస్యలపైనే చివరి వరకు పోరాడి విజయం సాధించడమేకాక ప్రజలను చైతన్యపరుస్తూ వచ్చాయి. ఈ చిత్రాలు ఎప్పుడు చూసినా అదే స్ఫూర్తి కలగడం సహజం. అంతగా ఇలాంటి చిత్రాల్తో ప్రజలు మమేకమైపోయారు. ఎప్పటికప్పుడు ఎవరో ఒకరు ఎర్రసినిమాల నిర్మాతగా పేరొంది అదే బాటలో పయనించడం ద్వారా నేటి సినిమా వ్యవస్థలో సమతూక సినిమాలు వస్తున్నాయి.

'కలిసివుంటే కలదు సుఖం, కులగోత్రాలు, ఉమ్మడి బ్రతుకులు, ఈనాడు, రాజకీయ చదరంగం, ఠాగూర్' వంటి సినిమాల్లో కూడా ప్రజల సమస్యలు, ఉద్వేగాలు వున్నాయి. కానీ ఇలాంటి సినిమాలకు కమర్షియల్ విలువలు ఎక్కువగా అద్దడం వల్ల 'సమస్య – పరిష్కారం' అనేవి అంతర్లీనంగా నడుస్తూ మిగతా కథ బాగా ఎలివేట్ కావడం వల్ల ఈ చిత్రాలు ఎర్రచిత్రాలు చేసినంతగా ప్రభావితం చేయలేదనే చెప్పాలి. ఉదాహరణకు 'ఠాగూర్'లో హాస్పిటల్ సన్నివేశం ఎలివేట్ అయినంతగా ఎర్రసినిమాలో ఎలివేట్ కాదు. ఎందుకంటే అక్కడ చిరంజీవి వంటి కాస్టింగ్ కనబడుతుంది. కానీ ఇదే సన్నివేశం ఎర్రసినిమా ద్వారా ప్రేక్షకులకు కరెక్ట్‌గా చేరగలిగితే ఠాగూర్ కంటే ఎక్కువగా గుండెల్లో నిలిచిపోతుందనేది వాస్తవం.

అంకితభావం కావాలి

ఎర్రసినిమాలు నిర్మిచాలన్నా, అదే బాటలో పూర్తిగా పయనించాలన్నా నిర్మాతగా వ్యవహరించే వ్యక్తికి సామాజిక స్పృహ, గట్స్ కావాలి. కాబట్టే ఇలాంటి వ్యక్తులను తెలుగు చిత్ర పరిశ్రమలో వేళ్లపై లెక్కబెట్టవచ్చు. బి.నరసింగరావు, మాదాల రంగారావు, ఆర్.నారాయణ మూర్తిలను ప్రధానంగా చెప్పుకోవచ్చు. 'భూమికోసం, దాసి' సినిమాలను బి.నరసింగరావు తీసి ఘనవిజయం సాధిస్తే 'విప్లవశంఖం, ఎర్రమట్టి' వంటి సినిమాలు మాదాలకు మంచి పేరు తెచ్చిపెట్టాయి. అయితే 'అర్ధరాత్రి స్వాతంత్ర్యం' నుండి 'వీర తెలంగాణ' (విడుదల కావాల్సి వుంది) వరకు వరుసగా తన సొంత బ్యానర్‌పై (స్నేహచిత్ర) ఎర్ర సినిమాలను ఆర్.నారాయణ మూర్తి నిర్మించినట్లు ఏ భాషలోనూ ఎవరూ నిర్మించలేదేమో! ఎర్రసినిమా నిర్మాతకు గిన్నిస్ రికార్డ్ వుంటే బహుశా ఆయనకే దక్కుతుందేమో! వీళ్లంతా వారి సినిమాలకు లాభాలను ఆశించలేదు. పెట్టుబడులు వచ్చి మళ్లీ ఇండస్ట్రీలో మరో సినిమాతో పదిమందికి అన్నం పెట్టేలా వుంటే చాలని ఆశించారు.

హిట్ బాటలో.....

ఎర్రసినిమా విజయం సాధిస్తే అది మామూలు విజయంలా వుండదని ఆయా సినిమాలు నిరూపించాయి. అప్పుడే కమర్షియల్ ఎర్ర నిర్మాతలు పుట్టారు. వారిలో వున్న సామాజిక స్పృహకు కమర్షియల్ విలువలను బాగా అద్ది సినిమాలను పెద్ద హిట్ సాధించడం మొదలుపెట్టారు. ఇక్కడ కూడా పోరే కావడంతో నిజమైన విప్లవ సినిమా వెనుకంజ వేయడం జరిగింది. టి.కృష్ణ దర్శకత్వంలో చాలా సినిమాలు రెడ్‌షేడ్‌లో వుంటూనే ఘనవిజయం సాధించాయి. అంతే! మాదాల వెనకబడ్డారు. ఆ తరువాత చాలాకాలం తర్వాత అదే టి.కృష్ణ పర్యవేక్షణలో ఆర్.నారాయణ మూర్తి 'అర్ధరాత్రి స్వాతంత్ర్యం' ప్రారంభించిన ఎర్రమార్కుతో 'ఎర్రసైన్యం'ను భారీ హిట్‌గా నిలిపారు. వెంటనే మళ్లీ కమర్షియల్ ఎలిమెంట్స్‌తో ఎన్.శంకర్ దర్శకత్వంలో 'ఎన్‌కౌంటర్' వంటి సినిమాలు, దాసరి దర్శకత్వంలో 'ఒసేయ్.. రాములమ్మ!, రౌడీ దర్బార్, సమ్మక్క – సారక్క' వంటివి వరుసకట్టాయి. ఈ పోరులో

ఆర్.నారాయణమూర్తి సినిమాలు వెనుకంజ వేశాయి. కమర్షియల్ ఎర్రసినిమాలు కోట్లు కుమ్మరించినా ఆ బాటను సక్సెస్ లేకపోవడంతో ఇట్టే వదిలేసే నిర్మాతల్లా వుండరు ఎర్రసినిమా నిర్మాతలు. అందుకే ఆర్.నారాయణమూర్తి తన పంథాలోనే ఇప్పటికీ ముందుకు సాగడం గమనార్హం. మాదాల కుమారుడు మాదాల రవి సైతం ఓ కమర్షియల్ ఎర్రసినిమాతో వచ్చి తన అదృష్టాన్ని పరీక్షించుకుని వెనుకంజ వేశారు. ఎర్రసినిమా తీసేవారికి ప్రేమకథలు, ఫ్యాక్షన్ సినిమాలు హిట్‌లు కొట్టి మూటలు తెచ్చిపెడుతున్నా ఆ పంథాను అనుసరించాలని వుండదు. అందుకే ఆర్.నారాయణ మూర్తి వంటివారు అప్పుడప్పుడు ఆ పంథాను అనుసరిస్తామని సరదాగా చెప్పడం కొసమెరుపు.

ఎర్రసినిమా - కమర్షియల్ హంగులు

ఎర్రసినిమా అనగానే అది లో బడ్జెట్ లో తయారవుతుంది. మేకప్‌లకు పెద్దగా ప్రాధాన్యత వుండదు. పెద్ద పెద్ద ఆర్టిస్టులు వుండరు. పెద్ద సాంకేతిక నిపుణులు అవసరం కూడా వుండదు. లో బడ్జెట్‌లోనే నిర్మాణం పూర్తికావడానికి అందరూ కృషిచేస్తారు. లొకేషన్లు సహజంగా వుంటాయి. ఆర్టిస్టులు డ్రామాల అనుభవశాలులై వుంటారు. లోకల్ టాలెంట్‌లు ప్రోత్సహించబడతాయి. చిత్రం అన్ని దశలు పూర్తి చేసుకుని అన్ని ఏరియాలు పెద్దగా లాభాలు ఆశించని రేంజ్‌లో బిజినెస్ జరుపుకుంటాయి. ఇదంతా ఎర్ర నిర్మాతల తీరు.

ఇక కమర్షియల్ ఎర్ర చిత్ర నిర్మాతల విషయానికొస్తే భారీ తారాగణం, అణవణువునా వెండితెర మెరిసేలా మేకప్‌లు, సెట్ లొకేషన్లు, భారీ సాంకేతిక నిపుణుల వర్గం వంటి వాటితో నిర్మితమయ్యేలా జాగ్రత్తలు తీసుకుంటారు. అనుకున్న దానికంటే ఎక్కువ పబ్లిసిటీ చేసి అన్ని ఏరియాలకు భారీ రేట్లకు అమ్మేస్తారు. మొదటి సినిమా విజయాన్ని, వరుస ఎర్రసినిమాల విజయాలను చవి చూసిన డిస్ట్రిబ్యూటర్లు ఎగబడి కొనేసి, ఆనక చేతులు కాలాయని ఏడుస్తారు. అయితే ఇలాంటి కమర్షియల్ ఎర్రచిత్ర నిర్మాతలు వెంటనే ఆ బాణీని వదిలేసి పాత బాణీలోకి వచ్చేస్తారు. అలాంటప్పుడు ఎప్పుడూ ఒకే పంథాను అనుసరించే ఎర్రసినిమా నిర్మాతలకు కష్టాలే ఎదురౌతాయి.

నిజానికి....

ఎర్ర సినిమాకి కావాల్సింది హంగులు, ఆర్భాటాలు కాదు. వాస్తవ పరిస్థితుల ప్రతిబింబాలు. కానీ నేటి సినిమా వ్యవస్థలో వచ్చిన మార్పుల వల్ల కొంత సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా వాడుకోక తప్పదు. అయితే ఆర్టిస్టులకు వాస్తవానికి తగ్గ మేకప్ చాలు. ఎర్రసినిమాలకు మాదిగ డప్పు దరువును మించిన మ్యూజిక్ అవసరం లేదు. ఆ శబ్దానికే రోమాలు నిక్కబొడుస్తాయి. గుండెల్లో ధైర్యం పెల్లుబికుతుంది.పాటలు ఎర్రసినిమాకు ప్రాణం. సగం సక్సెస్ పాటలపైనే ఆధారపడి వుంటుంది. అందుకే ఇలాంటి పాటలకు ప్రజాకవులు కావాలి. కమర్షియల్ కవులు అవసరంలేదు. పల్లెపదాలు, పదునైన పరుష పదాలు అవసరం. ఇక ఆలపించే గళం రాటుదేలిపోయి రాళ్లు పగులగొట్టేలా వుండాలి. నటించేవారు వాస్తవానికి ప్రతి రూపాలై వుండాలి. దర్శకులు ఊదరగొట్టే విధంలో కాకుండా సినిమా తీయగలిగితే ఎర్రసినిమా కమర్షియల్ సినిమాలకు సవాల్‌గా నిలుస్తుంది.

ఎరుపు భయం...

ఎర్రసినిమా రూపొందుతున్నా, విడుదలకు సిద్ధమౌతున్నా, విడుదలై విజయవంతంగా ప్రదర్శితమౌతున్నా పేద ప్రజలను పీడించేవారికి, దోచుకునే పాలకులకు భయం. అందుకే ఇలాంటి సినిమాలపై తెరవెనుక ఉక్కుపాదం మోపుతారు. సెన్సార్ కత్తెరకు బాగా పదును పెట్టిస్తారు. అవసరమైతే ఫైనాన్షియర్లమీద ఒత్తిడి తెచ్చి నిర్మాతకు కష్టాలు సృష్టిస్తారు. డిస్ట్రిబ్యూటర్లని బెదిరించి సినిమాను త్వరగా తీసేసేలా లేదా నిలుపుదల చేసేలా చేస్తారు. ఇదంతా ఎరుపు భయం. ఎర్రజెండా ఎగిరినా, ఎరుపు సినిమా బాగా ఆడినా ప్రజలు చైతన్యవంతులై తిరగబడతారు. పదిచోట్ల వినిపించే పది మాటల హోరులో పెత్తందార్లు ఎక్కడ కొట్టుకుపోతామోనన్న భయంతో ఎర్రసినిమాలకు బ్రేక్ వేస్తారు. అన్ని సినిమాలకు అవార్డులు ప్రకటించే ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు ఎర్రసినిమాలకు కనీసం ఒక్క విభాగంలో కూడా అవార్డు ఇవ్వరు. అవసరమైతే ఎర్రసినిమాలను కనుమరుగు చేసి నిర్మాతను మరింత కష్టాల్లో పడేస్తారు.

లాల్ సలామ్

తెలుగు చలన చిత్ర పరిశ్రమలో ఎర్రసినిమాలు మరే ఇతర పరిశ్రమలోనూ రానంతగా వచ్చాయి. ఎర్రసినిమాకు ఇతివృత్తాలు సమాజంలోని మంచి చెడులే. చెడు శాతం పెరిగి పోయినప్పుడు మంచి చేసే పోరాటమే ఎర్రసినిమా కథ. ఎర్రసినిమా సమాజంలో తాత్కాలిక ప్రభావాన్ని చూపినా వ్యక్తుల్లో మాత్రం ఇతివృత్తం అంతర్గతంగా నిలిచిపోతుంది. అలాంటి సంఘటన ఎదురైనప్పుడు తప్పకుండా ఫైర్ బయటకు వస్తుంది. మనరాష్ట్రంలో ఎర్ర సినిమా అన్ని ప్రాంతాల్లో ఒకే విధంగా ప్రభావితం చేయలేకపోతుంది. ఒక్కో ప్రాంతం ఒక్కో రకమైన సమస్యతో నడుస్తుంది. కనుక ఎర్రసినిమా అన్నింటిని ప్రతిబింబించకుండా ఏదో

ఒక ప్రాంత సమస్యపైనే నడవడం వల్ల బిజినెస్ పరంగా కూడా వెనుకబడిపోయి అంతంతమాత్రంగా వుంది. ఉదాహరణకు ఆర్.నారాయణమూర్తి తూర్పు గోదావరి జిల్లా వాసి అయినప్పటికీ ఆయన తీసిన చిత్రాలు నైజాంలోనే ఎక్కువగా ప్రభావితం చేయడం వల్ల బిజినెస్ పరంగా నైజాం మొత్తమే ఆయనను నిలబెడుతుందని చెప్పాలి. అలాకాక ఎర్రసినిమాల్లో కూడా అన్ని ప్రాంతాల సమస్యలు ప్రతిబింబించ గలిగితే అన్ని ప్రాంతాల్లోనూ బిజినెస్ జరుగుతుంది. ఏదేమైనా సామాజిక స్పృహ మేల్కొలిపే విధంగా ఎర్ర చిత్రాలు నిర్మించే నిర్మాతలకు ప్రేక్షకులు ఎప్పుడూ చేస్తారు లాల్ సలామ్!!

★

క్రైమ్ కథ

రాంగ్ మర్డర్

త్రివేండ్రం మెయిల్ స్పీడుగా వెడుతోంది. టిటిఇ వద్ద ఏదో బెర్తు ఎడ్జస్టు చేయమని కోరుతూ ఇద్దరుముగ్గురు రిజర్వు కంపార్టుమెంటులో డోర్‌వద్ద ఉన్నారు.త్రివేండ్రమ్‌లో 51 మిడిల్ బెర్తు ఎక్కాల్సినవాడు ఎక్కలేదు.వాడి పేరు చిన్నతంబి. టిటిఇ ముగ్గురులో ఒకడిని అదే ఏజ్ గ్రూపువాడిని ఎంపికచేసి బెర్తు చూపాడు. కొట్టాయం దాటిపోయింది. ఈ బెర్తుమీదకు రావల్సినవాడు రాలేదు. చెన్నయ్ వచ్చేవరకు నీవే చిన్నతంబివి. ఓకేనా?" చెప్పి ఇచ్చాడు.

"హమ్మయ్య హాయిగా నిద్రపోవచ్చు" అని బ్యాగ్‌లోంచి కోకోకోలాలో కలుపుకుని తెచ్చుకున్న విస్కి తాగుతూ బెర్తుమీద కూర్చున్నాడు జాన్. తాగుతున్నకొద్దీ మెదడు మొద్దుబారిపోయింది. మత్తుకళ్లతో అలా జోగుతూ నిద్రలోకి జారుకున్నాడు.

రాత్రి పది తరువాత కంపార్టుమెంటులో అంతా నిద్రలోకి జారు కున్నారు.ట్రయిన్ ఆగాల్సిన స్టేషన్‌ల్లో ఆగుతోంది.ఆవెంటనే కదిలి స్పీడు అందుకుంటోంది. కింద బెర్తుమీద ఒకామె నిద్రపోతోంది. ఆమె మీద చుక్కలు పడుతుంటే మిడిల్ బెర్తుమీద వ్యక్తి వాటర్ బాటిల్ లీకయి పడుతోందని చేత్తో తుడుచుకుంది. జిగటగా తగిలేసరికి చిన్న పాటి వెలుగులో వేలితో తుడిచిన చుక్కలు చూసింది. గతుక్కుమంది. రక్తం. అప్పటికే తన దుస్తులపై రక్తం పడిఉంది. కెవ్వుమని అరిచి గోల చేసింది. కంపార్టుమెంటులో ఏమి మునిగిందని లేచి కూర్చున్నారు.

కంపార్టుమెంటులో గస్తీ తిరుగుతున్న పోలీస్ వచ్చి ఆమె చేతిమీద రక్తం చూసి మిడిల్‌బెర్తుమీద వాడిని లేపాలని కుదిపాడు. మెడతెగి రక్తసిక్తమై ఉన్నాడు. ఖూనీ జరిగింది. ఎవరో చంపేసారు. ఎవరు అని కంపార్టుమెంటు రెండువైపులా లాక్‌చేసారు. సెల్‌లో అధికారులకు చెప్పాడు ఆపోలీసు. స్టేషన్‌లో ట్రయిన్ ఆగింది. శవం కిందకి దించారు. అతడిపేరు తెలియలేదు.చిన్నతంబి పేరుమీద ప్రయాణిస్తున్నాడు. టిటిఇ ఖాళీబెర్తును ఎలాట్ చేయకుండా అదే పేరుతో రాసుకున్నందుకు చర్యలు తీసుకున్నారు.

జాన్ శవం ఈరోడ్‌లో దించేశారు.

క్రయిమ్ పోలీసులు రంగప్రవేశం చేసారు.శవం దుస్తుల్లో పిస్తోలు ఒకటి దొరికింది కొంత క్యాష్ కూడా ఉంది. ఫోటోను కంప్యూటర్‌లో టాలీ చేసాక చెన్నయ్‌లో రౌడీషీటర్ అని తేలింది. ఇక త్రివేండ్రంలో టిక్కెట్ ఎవరు తీసారా అని ఆరాతీసారు.

చిన్నతంబి పేరు మీద తీసిన టిక్కెట్ రిజర్వుఫారమ్‌పై ఉన్న సెల్‌నెంబర్ ఆధారంగా ఒక ట్రావెల్ సంస్థ అని తేలింది.వారు ఎవరికోసం తీసారని ప్రశ్నించారు. కేరళలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే డేవిడ్ అని పోలీసులు కనుగొన్నారు.వెంటనే డేవిడ్‌ను కలిసారు.

అతడు అప్పటికే పిచ్చిపట్టినవాడిలా తన గెస్టు హవుస్‌లో ఉన్నాడు. చిన్నతంబికి రిజర్వు టిక్కెట్ ఇచ్చి అతడికి దగ్గరుండి తన మనుష్యులతో ఎక్కించాడు.వాడిని ఎర్నాకులంలో ఇద్దరు గూండాలు కంపార్టుమెంటులో మర్డర్ చేయడానికి పకడ్బందీగా ప్లాన్ చేసుకున్నాడు. తీరా చిన్నతంబి త్రివేండ్రంలో ట్రయిన్ ఎక్కేసాక, బెర్తుమీద సెద తీరుతున్నప్పుడు ఎక్కించిన వారంతా వెనుదిరిగి పోయారు. చంపాల్సినవారు ఎర్నాకులంలో ఎక్కేసి చంపేసాం అని ఫోన్‌లో చెప్పారు. కోడికి తెంచినట్టు చిన్నతంబి పీక కోసాం అని చడీచప్పుడు లేకుండా ఖతమ్ అయ్యాడన్నారు. ఆ తరు వాత చిన్నతంబి ఫోన్‌లో ట్రయిన్ కదిలేముందు దిగిపోయాను అని చెప్పాడు. అతడికి కడుపునొప్పి జబ్బు ఉందట.ఆసుపత్రిలో ఎడ్మిట్ అయ్యానని చెప్పడంతో డేవిడ్ కాలుకాలిన పిల్లి అయ్యాడు.

డేవిడ్‌ను పోలీసులు చూడగానే హంతకుడికి ఉన్న క్వాలిటీస్ ఉన్నాయి అని అనుకున్నారు."చిన్నతంబి అనేవాడికి రిజర్వు టిక్కెట్ తీసి త్రివేండ్రమ్‌లో ఎక్కించావు.ఎర్నాకులంలో మర్డర్‌కు ప్లాన్ చేసావు. మద్రాసుకు చెందిన జాన్ అనే రౌడీషీటర్‌కు ఖాళీగాఉన్న ఆ బెర్తు ఎలాట్ చేసారు. జాన్‌నే చిన్నతంబి అనుకుని నీమర్డర్ డీల్‌లో ఉన్న గూండాలు వచ్చి 51 నెంబర్ బెర్తుమీద పడుకున్నవాడిని పీక కోసి చంపేసారు" నేరుగా విషయానికి వచ్చి అడిగారు.

డేవిడ్‌కు అయోమయంగా ఉంది.

"ఎందుకు చిన్నతంబిని చంపాలనుకున్నావు?" క్రయిమ్ ఇన్‌స్పెక్టర్ రెట్టించాడు.

"సారీ మీరు పొరపడుతున్నారు. నేను టిక్కెట్ తీయడం కరెక్టే. అయితే చిన్నతంబికి కడుపులో నొప్పి ఉన్నందున ఆసుపత్రిలో ఎడ్మిటయ్యాడు. కావాలంటే అతడిని అడగండి" అని సెల్‌లో అతడితో మాట్లాడి పోలీసులకు అందించాడు.

"చిన్నతంబి నీవేకదా! ట్రయిన్ ఎక్కాక కడుపునొప్పి వచ్చినందున దిగిపోయావు ఈవిషయం డేవిడ్‌కు తెలుసా?"

"తెలియదు. దిగేటప్పుడు చెప్పలేదు. ఎందుకుసార్ ఇవన్నీ అడుగు తున్నారు."

"నీవు కడుపు నొప్పితో ఏమిప్రయాణం అని అనుకున్నావు. నీవే ఆ రోజు అక్కడ వుండివుంటే ఆబెర్తుమీద హత్యచేయబడేవాడివి.ఎర్నాకులం వద్ద నీవేననుకుని హత్య జరిగింది.హంతకులు ఇద్దరు కంపార్టుమెంటుకు అంటించే నోట్ 51 నెంబర్ బెర్తు పేరును పదేపదే తడిమారు.అక్కడ హంతకుల వేలిముద్రలు దొరికాయి.వారెవ్వరో త్వరలో పట్టుకుంటాం. నిన్ను చంపాల్సినంత శత్రువులు నీకున్నారా?"

"మైగాడ్ నాబెర్తు మీద ప్రయాణించేవాడిని చంపేసారా?"

"యస్ నీకు అదే కదా వివరంగా చెప్పాను.నీకు శత్రువులున్నారా లేదా? టిక్కెట్ తీసి ఇచ్చిన డేవిడ్ నీవు కోరితే టిక్కెట్ ఇచ్చాడా?"

"సార్ డేవిడే నాకు టిక్కెట్ ఇచ్చాడు.పైగా ఆట్రయిన్ వచ్చేవరకు డబ్బు ఇస్తాను అని ఇవ్వలేదు. వాయిదా వేసి ట్రయిన్ ఎక్కించాడు.అతడే నన్ను చంపించాలని చూసాడు" ఫోన్‌లో అరిచి చెప్పి భోరుమని ఏడ్చాడు.

"డేవిడ్ నీవే చంపాలనుకున్నావని మాకు ఎప్పుడో అర్థమయ్యింది. చిన్నతంబి కూడా చెప్పాడు. నిజాన్ని ఇక్కడే ఒప్పుకుంటావా? మాతో ఠాణాకు వచ్చాక ఒప్పుకుంటావా?" అడిగాడు ఇన్‌స్పెక్టర్

"రాంగ్ ఎటెమ్ట్ రాంగ్ మర్డర్" రెండు చేతులతో ముఖాన్ని కప్పేసు కున్నాడు డేవిడ్.

"చిన్నతంబికి అరవైలక్షలు ఇవ్వాల్సి ఉంది. నేను బ్యాంకులోంచి చిన్నతంబి పేరుతో చెక్కు ఇచ్చి విత్‌డ్రా చేయించాను. బయటికి వచ్చాక నేనే ఆ డబ్బు తీసుకుని అర్జంటుగా మరో డీల్‌లో జమ చేసేసి చిన్నతంబిని బతిమాలుకున్నాను. పదిరోజుల్లో అరవైలక్షలు చెల్లింపుతో బాటు ఈరోజు కొత్త డీల్‌కు సహకరించినందుకు ఐదులక్షలు అదనంగా ఇస్తానని చెప్పాను. ఆవిధంగా నమ్మించాను. హత్య చేయించేస్తే అతడి కుటుంబ సభ్యులకు అరవైలక్షలు విత్‌డ్రా చేసినట్టు బ్యాంకు ఆధారం ఉంటుంది. ఆడబ్బుతో రైలు ప్రయాణంచేసి హత్యకు గురయ్యాడు. ప్రాణంతో బాటు డబ్బు పోగొట్టుకున్నాడని అనుకుంటారు. ఇదే నాపథకం. కానీ బెడిసింది" అని డేవిడ్ నిజం ఒప్పుకున్నాడు.

- యర్నాగుల సుధాకరరావు



కాకరకాయ వేపుడు

కావలసిన వస్తువులు

కాకరకాయలు - పావుకిలో
ఉల్లిపాయలు - 2
కారం - 2 టేబుల్ స్పూన్లు
ఉప్పు - సరిపడా
నూనె - 100 గ్రాములు
పోపుసామాను - 2 స్పూన్లు
కరివేపాకు - 2 రెమ్మలు

తయారుచేసే పద్ధతి

కాకరకాయలు సన్నగా ముక్కలు కోసి కొద్దిగా ఉప్పు కలిపి పిండి పక్కన పెట్టుకోవాలి. ఉల్లిపాయలు సన్నగా ముక్కలు చేసుకోవాలి. బాండీలో నూనె వేసి పోపు సామాను వేసి చిటపటలాడేలా వేయించాలి. తర్వాత అందులో కరివేపాకు, ఉల్లిపాయ ముక్కలు వేసి వేగిన తర్వాత కాకరకాయ ముక్కలు కూడా వేసి వేయించుకోవాలి. ఇవి బాగా వేగిన తర్వాత కారం వేసి కలపాలి. ఇష్టమైన వారు ఇందులో కొద్దిగా బెల్లం పొడి కూడా వేసుకోవచ్చు.

కాయల వేపుడు

కావలసిన పదార్థాలు

కాకరకాయలు - అరకిలో
ఉల్లిపాయలు - 3
ఉప్పు - సరిపడా
కరివేపాకు - 4 రెమ్మలు
నూనె - నేతిగిన్నెడు
జీలకర్ర - 2 స్పూన్లు
ఎండు మిర్చి - 10
శనగపప్పు (పుట్నాలపప్పు) - 2 స్పూన్లు

తయారుచేసే పద్ధతి

కాకరకాయ రెండు చివరలు తీసి మజ్జిగలోకానీ, చింతపండులోకానీ ఉడికించాలి. పుట్నాల పప్పు, వేయించిన ఎండుమిర్చి, ఉల్లిపాయ ముక్కలు, జీలకర్ర, కరివేపాకు, ఉప్పు వేసి మెత్తగా దంచుకోవాలి. ఉడికించిన కాకరకాయలను తీసుకుని వాటిని మధ్యలో గాటు పెట్టి అందులో నూరి పెట్టుకున్న కారం పొడిని కొద్దిగా కూరాలి. బాండీలో నూనె వేసి కాగిన తర్వాత కారం కూరిపెట్టుకున్న కాకరకాయలను అందులో వేసి కొద్దిగా ఎర్రగా వేయించుకోవాలి.

కాకరకాయ పులుసు

కావలసిన పదార్థాలు

కాకరకాయలు - అరకిలో
ఉల్లిపాయలు - 3
పచ్చిమిర్చి - 2
చింతపండు - పెద్ద నిమ్మకాయంత
కారం - 1 స్పూన్
ఉప్పు - తగినంత
పసుపు - కొద్దిగా
బెల్లం - కొద్దిగా
నూనె - 2 స్పూన్లు
పోపు సామాను - 1స్పూన్
వెల్లుల్లి - 2 గర్భాలు

తయారుచేసే పద్ధతి

కాకరకాయలు అంగుళం పొడవుండే విధంగా ముక్కలు కోసుకోవాలి. ఉల్లిపాయలు, పచ్చిమిర్చి కూడా ముక్కలు కోసుకోవాలి. చింతపండు నానపెట్టుకోవాలి. బాండీలో నూనె వేసి కాగిన తర్వాత వెల్లుల్లి చితిపి వేసి తర్వాత మెంతులు, పోపుసామాను వేయాలి. అవి చిటపటలాడాక కరివేపాకు, ఉల్లిపాయ, పచ్చిమిర్చి ముక్కలు, కాకరకాయ ముక్కలు వేసి కొద్దిగా వేగనివ్వాలి. అవి వేగిన తర్వాత చింతపండు పులుసు కూడా అందులో పోసి ఉప్పు, కారం, పసుపు, బెల్లం వేసి పులుసు చిక్కబడేవరకు ఉడికించుకోవాలి.



కాకరకాయ కూర (మరో పద్ధతి)

కావలసిన పదార్థాలు

కాకరకాయలు - అరకిలో
చింతపండు - నిమ్మకాయంత
కారం - 2 స్పూన్లు
ఉప్పు - సరిపడా
బెల్లం - ఇష్టప్రకారం
నూనె - 100 గ్రా
పోపుసామాను - 1 స్పూన్
కరివేపాకు - 2 రెమ్మలు

తయారుచేసే పద్ధతి

ముందుగా కాకరకాయల్ని చక్రాల్లా సన్నగా కోసి చింతపండులో కానీ, పుల్ల మజ్జిగలోకానీ ఉప్పు వేసి బాగా వుడికించుకోవాలి. అవి మెత్తగా వుడికిన తర్వాత అందులోని నీళ్లన్నీ వార్చేయాలి. బాండీలో నూనె వేసి కాగాక పోపు సామాను, కరివేపాకు వేసి వేగనివ్వాలి. అందులోనే కాకరకాయ ముక్కలు వేసి వేయించాలి. ఇవి వేగిన తర్వాత ఉప్పు, కారం, పసుపు వేసి కలిపి దింపే ముందు కొద్దిగా బెల్లం వేస్తే బాగుంటుంది.



గంగోత్రి

ప్రకృతి అందాల ఒడి ఉత్తరాఖండ్

ప్రకృతి ద్వారా మనిషికి సహజంగా లభించిన అద్భుత వనరులు ఎన్నో ఉన్నాయి. పర్వతాలు, నదీనదాలు, అడవులు, లోయలు...ఇవన్నీ మానవునికి ప్రకృతి ప్రసాదించిన వరాలు. మనదేశంలోని ఒక్కో ప్రాంతం ఒక్కో ప్రకృతి వనరు ద్వారా ప్రసిద్ధిగాంచాయి. అయితే వీటన్నింటికీ భిన్నంగా పైన చెప్పిన వాటన్నింటినీ తన సొంతం చేసుకుని పర్యాటకులకు కనువిందు చేస్తున్న రాష్ట్రం ఉత్తరాఖండ్.

-బి.వి.యన్.పద్మరాజు

ఒకవైపు ఉత్తరప్రదేశ్, మరోవైపు హిమాచల్‌ప్రదేశ్, మూడో వైపు చైనా, నేపాల్ దేశాల సరిహద్దులను కలిగి ఉన్న ఈ రాష్ట్రం పర్యాటకరంగం మీదనే ప్రధానంగా ఆధారపడింది. భారతదేశానికి ఉత్తరాన ఉండి వెండికొండలుగా పిలవబడుతున్న హిమాలయాలు ఈ రాష్ట్రంలోనే ఉన్నాయి. గంగా, యమున, భాగీరథీ, సరయూ, అలక్‌నందా లాంటి ప్రసిద్ధిగాంచిన నదులు, నైనిటాల్, ముస్సోరిలాంటి ప్రఖ్యాత వేసవి విడిది కేంద్రాలు, పైడీ, ఆల్మోడా, చంపావత్, రానీఖేత్, ఖస్రూ లాంటి అద్భుత పర్యాటక కేంద్రాలు, గంగోత్రి, యమునోత్రి, హరిద్వార్, రిషికేష్, బదరీనాథ్, కేథారీనాథ్, పంచ్‌కేథర్, పంచ్‌బదరీ, పంచ్‌ప్రయాగ లాంటి ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రాలతో ఉత్తరాఖండ్ అలరారుతోంది. ఎటు చూసినా ఆకాశాన్ని తాకుతున్నట్లనిపించే ఎత్తైన కొండలు, పర్వతాలు, పూల చెట్లతో కనువిందు చేస్తున్న లోతైన లోయలు, అబ్బురపరిచే నదీ సోయగాలు... ఇవన్నీ పర్యాటకులను చూపు తిప్పుకోనీయకుండా చేస్తాయి. వీటన్నింటిలోనూ బహుళ ప్రాచుర్యం పొందిన కొన్ని ప్రదేశాల పుట్టు పూర్వోత్తరాలు, వివరాలు మీ కోసం.....

గంగ ఉద్భవించిన ప్రదేశమే 'గంగోత్రి'

భారతదేశంలోని నదులన్నింటిలో కంటే అతి పెద్ద నది గంగ. హిందువులు పరమ పవిత్రంగా పూజించే ఈ గంగానది ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని ఉత్తరకాశీ జిల్లాలో ఉన్న గ్రేటర్ హిమాలయాల పరిధిలో 3,402 మీటర్ల ఎత్తైన ప్రదేశంలో ఉద్భవిస్తోంది. గంగ పుట్టిన ఈ ప్రదేశాన్నే గంగోత్రిగా పిలుస్తున్నారు. హిందీలో ఉతారి అంటే దిగటం అని అర్థం. హిమాలయాల్లోంచి గంగ కిందికి దిగుతుంది కాబట్టి ఈ ప్రదేశానికి 'గంగ-ఉతారి' అనే పేరు వచ్చింది. ఈ పేరు క్రమంగా గంగోత్రిగా మారిపోయింది. కాలక్రమంలో ఇది ప్రముఖ పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రంగా మారింది. ప్రస్తుతం 606 మంది జనాభా కలిగి చిన్నపాటి నగర పంచాయితీ (మున్సిపాల్టీ) హోదాను పొందింది. 18వ శతాబ్దంలో నేపాలీ ఆర్మీ జనరల్ అమర్‌సింగ్ థాపా ఇక్కడ గంగకు ఒక ఆలయాన్ని కట్టించాడు. ప్రతి ఏటా దీపావళి రోజున ఈ ఆలయాన్ని మూసేస్తారు. తిరిగి మే నెలలో తెరుస్తారు. ఇక్కడికి వచ్చే భక్తుల సౌకర్యార్థం గంగోత్రి పట్టణాన్ని విద్యుదీకరించారు. అయితే చుట్టూ మంచు పర్వతాలు ఉండటం, శీతాకాలంలో మంచు చరియలు విరిగి



హరద్వార్ కుంభమేళా

చల్ చల్ పెట్రోల్

జూన్ 25వ తేదీన కేంద్ర ప్రభుత్వం భారతదేశంలో చమురు ఉత్పత్తుల ధరలపై నియంత్రణలను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయాన్ని పారిశ్రామిక వర్గాలు ఆహ్వానించాయి. ఇకపై చమురు ఉత్పత్తుల రంగంలో అవధుల్లేని విధంగా ప్రైవేటు పెట్టుబడులు వచ్చిపడతాయని ప్రభుత్వం, 'కొంతమంది' మేధావులు చెప్తున్నారు. మరోవైపున ధరాఘాతంతో కకావికలవుతున్న సామాన్య ప్రజానీకంపై ఇది కొండంత భారం అనటానికి వెనకాడాల్సిన అవసరం లేదు. ఈ పరిస్థితుల్లో నిత్య జీవితంలో చమురు ఉత్పత్తుల పాత్ర, చమురు ఉత్పత్తుల ధరవరల్లో వచ్చే మార్పులు, వాటికి కారణాలు, శుద్ధి ప్రక్రియ, పన్నుల విధానం గురించి క్లుప్తంగా తెలుసుకుందాం.

- కొండూరి వీరయ్య

పెట్రోలు, డీజిలు, కిరోసిన్, గ్యాస్. ఈ నాలుగు సరుకులు లేకుండా ఆధునిక మానవుడి అత్యాధునిక జీవితాన్ని ఊహించటం సాధ్యం కాదు. షుమారు శతాబ్దిన్నర కాలంగా జాతీయ ఆర్థిక వ్యవస్థల్లో చమురు కీలక పాత్ర పోషిస్తోంది. ప్రత్యేకించి చమురు శుద్ధి ప్రక్రియ మొదటిప్రపంచ యుద్ధానికి కాస్తంత ముందుగా ప్రారంభమైన చమురు శుద్ధి ప్రక్రియతో నిత్య జీవితంలో చమురు విడదీయరాని విధంగా పెనవేసుకుపోయింది. లేటెక్స్ కాటుక మొదలు, వాహనాలు సున్నితంగా నడవటానికి ఉపయోగించే కందెన నూనెల వరకూ, ధరించే బట్టల మొదలు ఇళ్లలో అలంకరించే కార్పెట్ల వరకూ... అంతెందుకు. మహిళలు నిత్యం ఉపయోగించే సౌందర్యసాధనాల మొదలు వైద్యులు రాసిచ్చే మందుల వరకూ అన్నింటిలోనూ చమురు ఉత్పత్తులు వివిధ పాళ్లలో మనకు దర్శనం ఇస్తాయి. ఒక్క మాటలో చెప్పాలంటే "ఎందెందు వెదకి చూసిన అందందే గలదు 'చమురు" అని నిర్ధారించుకోవచ్చు. చమురు, దాని ఉప ఉత్పత్తుల నుండి తయారయ్యే వస్తువులు జాబితా తయారు చేయాలనుకుంటే కనీసం 212 వస్తువుల జాబితాను చూడవచ్చు. కంప్యూటర్లు, కంప్యూటరు డిస్కులు, ఎరువులు, పురుగుమందులు, కృత్రిమ హృదయాలు, పేస్‌మేకర్స్, యాస్పిరిన్, కాంటాక్టు కళ్లద్దాలు, బ్యాండేజిలు, అత్యవసర శస్త్రచికిత్స సాధనాలు, ప్లాస్టిక్కు వస్తువులు, గృహోపకరణాలు, ఫోన్లు, బట్టలు, ఫుట్‌బాల్ వంటి క్రీడా వస్తువులు, తలంటుకునే షాంపూలు... ఇలా చెప్పుకుంటూ పోతే చమురు ఉత్పత్తులు లేని సరుకులు గుర్తించటం బ్రహ్మ విద్యే అవుతుంది. అందుకనే శాస్త్రజ్ఞులు మనం పెట్రో రసాయనాల యుగంలో జీవిస్తున్నామని నిర్ధారించారు.

ఇంత చమురు ఎక్కడ నుండి వస్తోంది ?

నిత్యజీవితంలో అంతగా ముడిపడి ఉన్న ఈ చమురు ఎలా వస్తుంది, ఎక్కడ నుండి వస్తుంది అన్న ఆసక్తి కలగటం సహజం. మన దేశానికి సంబంధించినంత వరకు దేశంలోని చమురు నిల్వలు వెలికి తీసే బాధ్యత భారత చమురు సహజవాయువుల కంపెనీది. ఈ కంపెనీ ఆధ్వర్యంలో అస్సాంలోని డిగ్బోయ్, మహారాష్ట్రలోని బోంబే హై, ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా గోదావరి బేసిన్‌లలో చమురు వెలికితీత కార్యక్రమాలు గత మూడు దశాబ్దాలుగా ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ మధ్యనే రిలయన్స్ కంపెనీ కెజి బేసిన్‌లో గ్యాస్ వెలికితీత పనుల్లో ప్రవేశించింది. ఎస్సార్, గుజరాత్ పెట్రోలియం కార్పొరేషన్, షెల్ అదాని వంటి మరికొన్ని ప్రైవేటు కంపెనీలు కూడా దేశంలో ఈపనిలో ఉన్నాయి. ఇక అంతర్జాతీయంగా చూసుకుంటే బ్రిటిష్ పెట్రోలియం (బిపి), షెల్ కంపెనీలు ప్రపంచంలో మూడొంతుల చమురు రంగంపై ఆధిపత్యం కలిగి ఉన్నాయి. ఈ సముద్ర నిల్వలు భూగర్భంలోనే కాదు. సముద్ర గర్భంలో కూడా దాగి ఉన్నాయి. ఆధునిక పెట్టుబడిదారీ విధానం నరసింహావతారంలో హిరణ్యకశ్యపుడి పొట్ట చీల్చి పేగులు బయటికి తీసినట్లుగా భూగర్భాన్ని చీల్చి చమురు బయటికి తీయటంలో

గంగోత్రి ఆలయం


రిషికేష్ లో ...

పడుతుండటం వల్ల కరెంటు సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడుతూ ఉంటుంది. ఈ సమయంలో విద్యుచ్ఛక్తి సరఫరాను పునరుద్ధరించటానికి ఎక్కువ సమయం పడుతుంది. ఈ పరిస్థితిని గమనించిన ఆలయ నిర్వాహకులు ఒక చిన్నపాటి జనరేటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ చిన్ని జనరేటర్ వల్ల జనించే కరెంటు కేవలం ఆలయ పరిసరాల్లో మాత్రమే వెలుగులు నింపగలుగుతోంది. ఈ కారణం వల్ల ఆలయానికి వచ్చే భక్తులు, సందర్శకులు ముందు జాగ్రత్త చర్యగా టార్చిలైట్లు, కొవ్వొత్తులను తీసుకొస్తుంటారు. ఉత్తరాఖండ్ రాజధాని డెహ్రాడూన్ నుండి ఒకరోజు పాటు ప్రయణిస్తే గంగోత్రికి చేరుకోవచ్చు. గంగోత్రికి వెళ్లేందుకు హరిద్వార్, రిషికేష్ నుండి కూడా మార్గాలున్నాయి.

హరిద్వార్ లేదా హరద్వార్

హరిద్వార్ అనే ప్రదేశాన్నే హరద్వార్ అని కూడా పిలుస్తారు. ఉత్తరాఖండ్ రాష్ట్రం మొత్తం విష్ణువు, శివుడి ఆలయాలతో నిండి ఉంది. విష్ణు భక్తులు ఆయన్ను హరిగా పిలుస్తారు. శైవులు శివుణ్ని హరుడిగా పిలుచుకుంటారు. ద్వారం అంటే గుమ్మం (గేట్) అని అర్థం. ఈ కారణంగా వైష్ణవులు, శైవులు తమకు ఇష్టమైన రీతిలో ఈ ప్రదేశాన్ని హరిద్వార్ లేదా హరద్వార్ అని పిలుచుకుంటారు. ప్రసిద్ధ క్షేత్రాలైన బదరీనాథ్, కేధారీనాథ్‌లకు హరిద్వార్‌ను 'గేట్‌వేగా' పిలుస్తారు. దేశంలో కుంభమేళా జరిగే నాలుగు ప్రముఖమైన ప్రదేశాల్లో హరిద్వార్ ప్రధానమైంది. ప్రతి 12 ఏళ్లకు ఒకసారి హరిద్వార్‌లో జరిగే కుంభమేళాకు దేశం నలుమూలల నుండి భక్తులు లక్షల సంఖ్యలో హాజరవుతుంటారు. ఈ సమయంలో హరిద్వార్ రోడ్లన్నీ జనంతో కిక్కిరిసిపోతుంటాయి. హరిద్వార్‌లో ఆశ్రమాలు, ధర్మశాలలు ఎక్కువగా కనబడతాయి. ఇక్కడ ఉత్తరాఖండ్ రాష్ట్ర ప్రభుత్వం పర్యాటకుల సౌకర్యార్థం రెండు టూరిస్టు బంగళాలను నిర్మించింది. వీటి ద్వారా గంగానది సోయగాలను తిలకించవచ్చు. ఇవి కాకుండా పర్యాటకుల కోసం ఎన్నో ప్రయివేటు హోటళ్లు, లాడ్జీలు అందుబాటులో ఉన్నాయి.

యోగా కేంద్రం 'రిషికేష్'

హరిద్వార్‌కు 24 కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రసిద్ధ యోగా కేంద్రమే రిషికేష్. ఇక్కడ వేలాది మంది మునులు, రుషులు తపస్సు చేస్తుంటారు. ఈ ప్రదేశంలో గంగానది రూపం రుషి తలలోని కేశంలాగా వంకర్లు తిరుగుతుంటుందని, అందువల్లే ఈ ప్రదేశానికి 'రిషికేష్' అనే పేరు వచ్చిందని ఇక్కడి ప్రజలు చెబుతుంటారు. ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని డెహ్రాడూన్, టెహ్రీ, పౌరీ అనే మూడు జిల్లాల కూడలిలో రిషికేష్ ఉంది. ఈ కూడలినే గార్వాల్ డివిజన్ అని పిలుస్తారు. గంగానది అవతలి ఒడ్డును, ఇవతలి ఒడ్డును కలుపుతూ రామ్‌ఝూలా, లక్ష్మణ్‌ఝూలా అనే రెండు ప్రసిద్ధిగాంచిన వంతెనలు ఇక్కడ ఉన్నాయి. 450 అడుగుల పొడవు గల లక్ష్మణ్‌ఝూలా స్టీల్ తాళ్లతో రెండువైపులా కట్టివేయబడి ఉంది. లక్ష్మణ్‌ఝూలాను 1939లో నిర్మించగా, రామ్‌ఝూలాను 1986లో నిర్మించారు. ఈ వంతెనలపై నడుస్తున్నట్లు గాలిలో ఊగుతున్నట్లనిపించి ఒకరకంగా అనిర్వచనీయమైన అనుభూతికి, మరోరకంగా భయానికి లోనవుతుంటాము. రిషికేష్‌లో ఉన్న ప్రధాన ఘాట్లలో త్రివేణీఘాట్ అనేది చాలా ప్రముఖమైంది.

ప్రభుత్వ అకాడమీలు-శిక్షణా కేంద్రాలు

ప్రసిద్ధ నదులు, పుణ్యక్షేత్రాలు, సందర్శనా ప్రదేశాలే కాకుండా కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యాన నడిచే వివిధ అకాడమీలు, శిక్షణా కేంద్రాలు ఉత్తరాఖండ్‌లో ఉన్నాయి. వీటిలో ముఖ్యమైనవి ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (ఐఎఎస్), ఫారెస్ట్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఎఫ్‌ఆర్ఐ), ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ (ఐఎఫ్ఎస్), ఇండియన్ మిల్ట్రీ అకాడమీ (ఐఎంఎ) ముఖ్యమైనవి. ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (ఐఎఎస్) కేంద్రం ప్రకృతి అందాల నడుమ ముస్సోరిలో కొలువుతీరింది. ఐఎంఎ, ఫారెస్ట్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ అనే సంస్థ ఉత్తరాఖండ్ రాజధాని డెహ్రాడూన్‌లో ఉన్నాయి. డెహ్రాడూన్ పరిసర ప్రాంతాల్లో దట్టమైన అటవీ ప్రాంతాలు ఉండటం వల్ల ఇక్కడ ఫారెస్టు రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌ను నెలకొల్పారు. బ్రిటీష్ కాలం నుండే ఇక్కడ అటవీ సంబంధ పరిశోధనలు, కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. అటవీ రేంజర్లు, ఫారెస్టు అధికారులకు శిక్షణనిచ్చేందుకు గాను 1878లోనే ఇక్కడ ఒక అటవీ పాఠశాల (ఫారెస్ట్ స్కూల్)ను ఏర్పాటు చేశారు. 1884లో ఈ పాఠశాలను అప్పటి బ్రిటీషిండియా ప్రభుత్వం తన అధీనంలోకి తీసుకుంది. 1906లో ఈ పాఠశాల ప్రస్తుతమున్న ఇన్‌స్టిట్యూట్‌గా రూపాంతరం చెందింది. అప్పుడు చిన్నచిన్న గదుల్లో ప్రయోగాలు నిర్వహించేవారు. 1914లో సకల హంగులు, అత్యాధునిక ప్రయోగశాలలతో విశాలమైన భవనాలను నిర్మించారు. ప్రస్తుతం భవనాల్లోనే అడవుల పరిరక్షణ, అటవీ ఉత్పత్తులను పెంచటం, పర్యావరణ సమతూల్యతను కాపాడటం తదితర అంశాలపై శాస్త్రవేత్తలు క్షుణ్ణంగా అధ్యయనం సాగిస్తుంటారు. వీటన్నింటికీ అవసరమైన సిల్వి కల్చర్, ఫారెస్టు ఎకనామిక్స్, ఫారెస్ట్ ఎంటమాలజీ, ఫారెస్టు బోటనీ, ఫారెస్ట్ బోటనీ తదితర శాస్త్రాలను, సబ్జెక్టులను బోధిస్తుంటారు. ఈ బోధన కోసం ఇండియన్ ఫారెస్టు సర్వీస్ నుండి నలుగురు సీనియర్ అధికారులు, ఒక ప్రత్యేకాధికారిని కేటాయించారు.

ప్రకృతి అందాలు..ఆధ్యాత్మిక కేంద్రాలు...నదుల సోయగాలు....మంచుకురిసే హిమాలయాలు.....పలు ప్రభుత్వ శిక్షణా సంస్థలు, అకాడమీలు....ఇన్ని ప్రత్యేకతలున్న ఉత్తరాఖండ్ రాష్ట్రాన్ని సందర్శించాలంటే ముందుగా దేశ రాజధానికి ఢిల్లీకి చేరుకోవాలి. అక్కడి నుండి ఉత్తరాఖండ్ రాజధానికి రైల్లోగాని, బస్సులో గాని చేరుకోవచ్చు. ప్రకృతి రమణీయతను ఆస్వాదించొచ్చు. ★

ఆర్.నారాయణమూర్తి సినిమాలు వెనుకంజ వేశాయి. కమర్షియల్ ఎర్రసినిమాలు కోట్లు కుమ్మరించినా ఆ బాటను సక్సెస్ లేకపోవడంతో ఇట్టే వదిలేసే నిర్మాతల్లా వుండరు ఎర్రసినిమా నిర్మాతలు. అందుకే ఆర్.నారాయణమూర్తి తన పంథాలోనే ఇప్పటికీ ముందుకు సాగడం గమనార్హం. మాదాల కుమారుడు మాదాల రవి సైతం ఓ కమర్షియల్ ఎర్రసినిమాతో వచ్చి తన అదృష్టాన్ని పరీక్షించుకుని వెనుకంజ వేశారు. ఎర్రసినిమా తీసేవారికి ప్రేమకథలు, ఫ్యాక్షన్ సినిమాలు హిట్‌లు కొట్టి మూటలు తెచ్చిపెడుతున్నా ఆ పంథాను అనుసరించాలని వుండదు. అందుకే ఆర్.నారాయణ మూర్తి వంటివారు అప్పుడప్పుడు ఆ పంథాను అనుసరిస్తామని సరదాగా చెప్పడం కొసమెరుపు.

ఎర్రసినిమా - కమర్షియల్ హంగులు

ఎర్రసినిమా అనగానే అది లో బడ్జెట్ లో తయారవుతుంది. మేకప్‌లకు పెద్దగా ప్రాధాన్యత వుండదు. పెద్ద పెద్ద ఆర్టిస్ట్‌లు వుండరు. పెద్ద సాంకేతిక నిపుణులు అవసరం కూడా వుండదు. లో బడ్జెట్‌లోనే నిర్మాణం పూర్తికావడానికి అందరూ కృషిచేస్తారు. లొకేషన్లు సహజంగా వుంటాయి. ఆర్టిస్ట్‌లు డ్రామాల అనుభవశాలులై వుంటారు. లోకల్ టాలెంట్‌లు ప్రోత్సహించబడతాయి. చిత్రం అన్ని దశలు పూర్తి చేసుకుని అన్ని ఏరియాలు పెద్దగా లాభాలు ఆశించని రేంజ్‌లో బిజినెస్ జరుపుకుంటాయి. ఇదంతా ఎర్ర నిర్మాతల తీరు.

ఇక కమర్షియల్ ఎర్ర చిత్ర నిర్మాతల విషయానికొస్తే భారీ తారాగణం, అణవణువునా వెండితెర మెరిసేలా మేకప్‌లు, సెట్ లొకేషన్లు, భారీ సాంకేతిక నిపుణుల వర్గం వంటి వాటితో నిర్మితమయ్యేలా జాగ్రత్తలు తీసుకుంటారు. అనుకున్న దానికంటే ఎక్కువ పబ్లిసిటీ చేసి అన్ని ఏరియాలకు భారీ రేట్లకు అమ్మేస్తారు. మొదటి సినిమా విజయాన్ని, వరుస ఎర్రసినిమాల విజయాలను చవి చూసిన డిస్ట్రిబ్యూటర్లు ఎగబడి కొనేసి, ఆనక చేతులు కాలాయని ఏడుస్తారు. అయితే ఇలాంటి కమర్షియల్ ఎర్రచిత్ర నిర్మాతలు వెంటనే ఆ బాణీని వదిలేసి పాత బాణీలోకి వచ్చేస్తారు. అలాంటప్పుడు ఎప్పుడూ ఒకే పంథాను అనుసరించే ఎర్రసినిమా నిర్మాతలకు కష్టాలే ఎదురౌతాయి.

నిజానికి....

ఎర్ర సినిమాకి కావాల్సింది హంగులు, ఆర్భాటాలు కాదు. వాస్తవ పరిస్థితుల ప్రతిబింబాలు. కానీ నేటి సినిమా వ్యవస్థలో వచ్చిన మార్పుల వల్ల కొంత సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా వాడుకోక తప్పదు. అయితే ఆర్టిస్టులకు వాస్తవానికి తగ్గ మేకప్ చాలు. ఎర్రసినిమాలకు మాదిగ డప్పు దరువును మించిన మ్యూజిక్ అవసరం లేదు. ఆ శబ్దానికే రోమాలు నిక్కబొడుస్తాయి. గుండెల్లో ధైర్యం పెల్లుబికుతుంది. పాటలు ఎర్రసినిమాకు ప్రాణం. సగం సక్సెస్ పాటలపైనే ఆధారపడి వుంటుంది. అందుకే ఇలాంటి పాటలకు ప్రజాకవులు కావాలి. కమర్షియల్ కవులు అవసరంలేదు. పల్లెపదాలు, పదునైన పరుష పదాలు అవసరం. ఇక ఆలపించే గళం రాటుదేలిపోయి రాళ్ళు పగులగొట్టేలా వుండాలి. నటించేవారు వాస్తవానికి ప్రతి రూపాలై వుండాలి. దర్శకులు ఊదరగొట్టే విధంలో కాకుండా సినిమా తీయగలిగితే ఎర్రసినిమా కమర్షియల్ సినిమాలకు సవాల్‌గా నిలుస్తుంది.

ఎరుపు భయం...

ఎర్రసినిమా రూపొందుతున్నా, విడుదలకు సిద్ధమౌతున్నా, విడుదలై విజయవంతంగా ప్రదర్శితమౌతున్నా పేద ప్రజలను పీడించేవారికి, దోచుకునే పాలకులకు భయం. అందుకే ఇలాంటి సినిమాలపై తెరవెనుక ఉక్కుపాదం మోపుతారు. సెన్సార్ కత్తెరకు బాగా పదును పెట్టిస్తారు. అవసరమైతే ఫైనాన్షియర్లమీద ఒత్తిడి తెచ్చి నిర్మాతకు కష్టాలు సృష్టిస్తారు. డిస్ట్రిబ్యూటర్లని బెదిరించి సినిమాను త్వరగా తీసేసేలా లేదా నిలుపుదల చేసేలా చేస్తారు. ఇదంతా ఎరుపు భయం. ఎర్రజెండా ఎగిరినా, ఎరుపు సినిమా బాగా ఆడినా ప్రజలు చైతన్యవంతులై తిరగబడతారు. పదిచోట్ల వినిపించే పది మాటల హోరులో పెత్తందార్లు ఎక్కడ కొట్టుకుపోతామోనన్న భయంతో ఎర్రసినిమాలకు బ్రేక్ వేస్తారు. అన్ని సినిమాలకు అవార్డులు ప్రకటించే ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు ఎర్రసినిమాలకు కనీసం ఒక్క విభాగంలో కూడా అవార్డు ఇవ్వరు. అవసరమైతే ఎర్రసినిమాలను కనుమరుగు చేసి నిర్మాతను మరింత కష్టాల్లో పడేస్తారు.

లాల్ సలామ్

తెలుగు చలన చిత్ర పరిశ్రమలో ఎర్రసినిమాలు మరే ఇతర పరిశ్రమలోనూ రానంతగా వచ్చాయి. ఎర్రసినిమాకు ఇతివృత్తాలు సమాజంలోని మంచి చెడులే. చెడు శాతం పెరిగిపోయినప్పుడు మంచి చేసే పోరాటమే ఎర్రసినిమా కథ. ఎర్రసినిమా సమాజంలో తాత్కాలిక ప్రభావాన్ని చూపినా వ్యక్తుల్లో మాత్రం ఇతివృత్తం అంతర్గతంగా నిలిచిపోతుంది. అలాంటి సంఘటన ఎదురైనప్పుడు తప్పకుండా ఫైర్ బయటకు వస్తుంది. మనరాష్ట్రంలో ఎర్ర సినిమా అన్ని ప్రాంతాల్లో ఒకే విధంగా ప్రభావితం చేయలేకపోతుంది. ఒక్కో ప్రాంతం ఒక్కో రకమైన సమస్యతో నడుస్తుంది. కనుక ఎర్రసినిమా అన్నింటిని ప్రతిబింబించకుండా ఏదో

ఒక ప్రాంత సమస్యపైనే నడవడం వల్ల బిజినెస్ పరంగా కూడా వెనుకబడిపోయి అంతంతమాత్రంగా వుంది. ఉదాహరణకు ఆర్.నారాయణమూర్తి తూర్పు గోదావరి జిల్లా వాసి అయినప్పటికీ ఆయన తీసిన చిత్రాలు నైజాంలోనే ఎక్కువగా ప్రభావితం చేయడం వల్ల బిజినెస్ పరంగా నైజాం మొత్తమే ఆయనను నిలబెడుతుందని చెప్పాలి. అలాకాక ఎర్రసినిమాల్లో కూడా అన్ని ప్రాంతాల సమస్యలు ప్రతిబింబించ గలిగితే అన్ని ప్రాంతాల్లోనూ బిజినెస్ జరుగుతుంది. ఏదేమైనా సామాజిక స్పృహ మేల్కొలిపే విధంగా ఎర్ర చిత్రాలు నిర్మించే నిర్మాతలకు ప్రేక్షకులు ఎప్పుడూ చేస్తారు లాల్ సలామ్!!

★

క్రైమ్ కథ

రాంగ్ మర్డర్

త్రివేండ్రం మెయిల్ స్పీడుగా. వెడుతోంది. టిటిఇ వద్ద ఏదో బెర్తు ఎడ్జస్టు చేయమని కోరుతూ ఇద్దరుముగ్గురు రిజర్వు కంపార్టుమెంటులో డోర్‌వద్ద ఉన్నారు.త్రివేండ్రమ్‌లో 51 మిడిల్ బెర్తు ఎక్కాల్సినవాడు ఎక్కలేదు.వాడి పేరు చిన్నతంబి. టిటిఇ ముగ్గురులో ఒకడిని అదే ఏజ్ గ్రూపువాడిని ఎంపికచేసి బెర్తు చూపాడు. కొట్టాయం దాటిపోయింది. ఈ బెర్తుమీదకు రావల్సినవాడు రాలేదు. చెన్నయ్ వచ్చేవరకు నీవే చిన్నతంబివి. ఓకేనా?" చెప్పి ఇచ్చాడు.

"హమ్మయ్య హాయిగా నిద్రపోవచ్చు" అని బ్యాగ్‌లోంచి కోకోకోలాలో కలుపుకుని తెచ్చుకున్న విస్కి తాగుతూ బెర్తుమీద కూర్చున్నాడు జాన్. తాగుతున్నకొద్దీ మెదడు మొద్దుబారిపోయింది. మత్తుకళ్లతో అలా జోగుతూ నిద్రలోకి జారుకున్నాడు.

రాత్రి పది తరువాత కంపార్టుమెంటులో అంతా నిద్రలోకి జారు కున్నారు.ట్రయిన్ ఆగాల్సిన స్టేషన్‌ల్లో ఆగుతోంది.ఆవెంటనే కదిలి స్పీడు అందుకుంటోంది. కింద బెర్తుమీద ఒకామె నిద్రపోతోంది. ఆమె మీద చుక్కలు పడుతుంటే మిడిల్ బెర్తుమీద వ్యక్తి వాటర్ బాటిల్ లీకయి పడుతోందని చేత్తో తుడుచుకుంది. జిగటగా తగిలేసరికి చిన్న పాటి వెలుగులో వేలితో తుడిచిన చుక్కలు చూసింది. గతుక్కుమంది. రక్తం. అప్పటికే తన దుస్తులపై రక్తం పడిఉంది. కెవ్వుమని అరిచి గోల చేసింది. కంపార్టుమెంటులో ఏమి మునిగిందని లేచి కూర్చున్నారు.

కంపార్టుమెంటులో గస్తీ తిరుగుతున్న పోలీస్ వచ్చి ఆమె చేతిమీద రక్తం చూసి మిడిల్‌బెర్తుమీద వాడిని లేపాలని కుదిపాడు. మెడతెగి రక్తసిక్తమై ఉన్నాడు. ఖూనీ జరిగింది. ఎవరో చంపేసారు. ఎవరు అని కంపార్టుమెంటు రెండువైపులా లాక్‌చేసారు. సెల్‌లో అధికారులకు చెప్పాడు ఆపోలీసు. స్టేషన్‌లో ట్రయిన్ ఆగింది. శవం కిందకి దించారు. అతడిపేరు తెలియలేదు.చిన్నతంబి పేరుమీద ప్రయాణిస్తున్నాడు. టిటిఇ ఖాళీబెర్తును ఎలాట్ చేయకుండా అదే పేరుతో రాసుకున్నందుకు చర్యలు తీసుకున్నారు.

జాన్ శవం ఈరోడ్‌లో దించేశారు.

క్రయిమ్ పోలీసులు రంగప్రవేశం చేసారు.శవం దుస్తుల్లో పిస్తోలు ఒకటి దొరికింది కొంత క్యాష్ కూడా ఉంది. ఫోటోను కంప్యూటర్‌లో టాలీ చేసాక చెన్నయ్‌లో రౌడీషీటర్ అని తేలింది. ఇక త్రివేండ్రంలో టిక్కెట్ ఎవరు తీసారా అని ఆరాతీసారు.

చిన్నతంబి పేరు మీద తీసిన టిక్కెట్

రిజర్వుఫారమ్‌పై ఉన్న సెల్‌నెంబర్ ఆధారంగా ఒక ట్రావెల్ సంస్థ అని తేలింది.వారు ఎవరికోసం తీసారని ప్రశ్నించారు. కేరళలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే డేవిడ్ అని పోలీసులు కనుగొన్నారు.వెంటనే డేవిడ్‌ను కలిసారు.

అతడు అప్పటికే పిచ్చిపట్టినవాడిలా తన గెస్టు హవుస్‌లో ఉన్నాడు. చిన్నతంబికి రిజర్వు టిక్కెట్ ఇచ్చి అతడికి దగ్గరుండి తన మనుష్యులతో ఎక్కించాడు.వాడిని ఎర్నాకులంలో ఇద్దరు గూండాలు కంపార్టుమెంటులో మర్డర్ చేయడానికి పకడ్బందీగా ప్లాన్ చేసుకున్నాడు. తీరా చిన్నతంబి త్రివేండ్రంలో ట్రయిన్ ఎక్కేసాక, బెర్తుమీద సేద తీరుతున్నప్పుడు ఎక్కించిన వారంతా వెనుదిరిగి పోయారు. చంపాల్సినవారు ఎర్నాకులంలో ఎక్కేసి చంపేసాం అని ఫోన్‌లో చెప్పారు. కోడికి తెంచినట్టు చిన్నతంబి పీక కోసాం అని చడీచప్పుడు లేకుండా ఖతమ్ అయ్యాడన్నారు. ఆ తరు వాత చిన్నతంబి ఫోన్‌లో ట్రయిన్ కదిలేముందు దిగిపోయాను అని చెప్పాడు. అతడికి కడుపునొప్పి జబ్బు ఉందట.ఆసుపత్రిలో ఎడ్మిట్ అయ్యానని చెప్పడంతో డేవిడ్ కాలుకాలిన పిల్లి అయ్యాడు.

డేవిడ్‌ను పోలీసులు చూడగానే హంతకుడికి ఉన్న క్వాలిటీస్ ఉన్నాయి అని అనుకున్నారు."చిన్నతంబి అనేవాడికి రిజర్వు టిక్కెట్ తీసి త్రివేండ్రమ్‌లో ఎక్కించావు.ఎర్నాకులంలో మర్డర్‌కు ప్లాన్ చేసావు. మద్రాసుకు చెందిన జాన్ అనే రౌడీషీటర్‌కు ఖాళీగాఉన్న ఆ బెర్తు ఎలాట్ చేసారు. జాన్‌నే చిన్నతంబి అనుకుని నీమర్డర్ డీల్‌లో ఉన్న గూండాలు వచ్చి 51 నెంబర్ బెర్తుమీద పడుకున్నవాడిని పీక కోసి చంపేసారు" నేరుగా విషయానికి వచ్చి అడిగారు.

డేవిడ్‌కు అయోమయంగా ఉంది.

"ఎందుకు చిన్నతంబిని చంపాలనుకున్నావు?" క్రయిమ్ ఇన్‌స్పెక్టర్ రెట్టించాడు.

"సారీ మీరు పొరపడుతున్నారు. నేను టిక్కెట్ తీయడం కరెక్టే. అయితే చిన్నతంబికి కడుపులో నొప్పి ఉన్నందున ఆసుపత్రిలో ఎడ్మిటయ్యాడు. కావాలంటే అతడిని అడగండి" అని సెల్‌లో అతడితో మాట్లాడి పోలీసులకు అందించాడు.

"చిన్నతంబి నీవేకదా! ట్రయిన్ ఎక్కాక కడుపునొప్పి వచ్చినందున దిగిపోయావు ఈవిషయం డేవిడ్‌కు తెలుసా?"

"తెలియదు. దిగేటప్పుడు చెప్పలేదు. ఎందుకుసార్ ఇవన్నీ అడుగు తున్నారు."

"నీవు కడుపు నొప్పితో ఏమిప్రయాణం అని అనుకున్నావు. నీవే ఆ రోజు అక్కడ వుండివుంటే ఆబెర్తుమీద హత్యచేయబడేవాడివి.ఎర్నాకులం వద్ద నీవేననుకుని హత్య జరిగింది.హంతకులు ఇద్దరు కంపార్టుమెంటుకు అంటించే నోట్ 51 నెంబర్ బెర్తు పేరును పదేపదే తడిమారు.అక్కడ హంతకుల వేలిముద్రలు దొరికాయి.వారెవ్వరో త్వరలో పట్టుకుంటాం. నిన్ను చంపాల్సినంత శత్రువులు నీకున్నారా?"

"మైగాడ్ నాబెర్తు మీద ప్రయాణించేవాడిని చంపేసారా?"

"యస్ నీకు అదే కదా వివరంగా చెప్పాను.నీకు శత్రువులున్నారా లేదా? టిక్కెట్ తీసి ఇచ్చిన డేవిడ్ నీవు కోరితే టిక్కెట్ ఇచ్చాడా?"

"సార్ డేవిడే నాకు టిక్కెట్ ఇచ్చాడు.పైగా ఆట్రయిన్ వచ్చేవరకు డబ్బు ఇస్తాను అని ఇవ్వలేదు. వాయిదా వేసి ట్రయిన్ ఎక్కించాడు.అతడే నన్ను చంపించాలని చూసాడు" ఫోన్‌లో అరిచి చెప్పి భోరుమని ఏడ్చాడు.

"డేవిడ్ నీవే చంపాలనుకున్నావని మాకు ఎప్పుడో అర్థమయ్యింది. చిన్నతంబి కూడా చెప్పాడు. నిజాన్ని ఇక్కడే ఒప్పుకుంటావా? మాతో ఠాణాకు వచ్చాక ఒప్పుకుంటావా?" అడిగాడు ఇన్‌స్పెక్టర్

"రాంగ్ ఎటెమ్ప్ట్ రాంగ్ మర్డర్" రెండు చేతులతో ముఖాన్ని కప్పేసు కున్నాడు డేవిడ్.

"చిన్నతంబికి అరవైలక్షలు ఇవ్వాల్సి ఉంది. నేను బ్యాంకులోంచి చిన్నతంబి పేరుతో చెక్కు ఇచ్చి విత్‌డ్రా చేయించాను. బయటికి వచ్చాక నేనే ఆ డబ్బు తీసుకుని అర్జంటుగా మరో డీల్‌లో జమ చేసేసి చిన్నతంబిని బతిమాలుకున్నాను. పదిరోజుల్లో అరవైలక్షలు చెల్లింపుతో బాటు ఈరోజు కొత్త డీల్‌కు సహకరించినందుకు ఐదులక్షలు అదనంగా ఇస్తానని చెప్పాను. ఆవిధంగా నమ్మించాను. హత్య చేయించేస్తే అతడి కుటుంబ సభ్యులకు అరవైలక్షలు విత్‌డ్రా చేసినట్టు బ్యాంకు ఆధారం ఉంటుంది. ఆడబ్బుతో రైలు ప్రయాణంచేసి హత్యకు గురయ్యాడు. ప్రాణంతో బాటు డబ్బు పోగొట్టుకున్నాడని అనుకుంటారు. ఇదే నాపథకం. కానీ బెడిసింది" అని డేవిడ్ నిజం ఒప్పుకున్నాడు.

- యర్నాగుల సుధాకరరావు

కొత్త పుస్తకాలు

మహిళా జీవన సాదృశ్యం 'మా'

సమాజాన్ని నిశితంగా పరిశీలించగలిగిన వ్యక్తికి సమాజంలోని సమస్యలో, సంఘటనలో, సంస్కృతులో, సంవేదనలో హృదయాన్ని స్పందింపజేస్తాయి. అయితే ఆ స్పందనకు చలించి కొందరు కృంగిపోతుంటారు. మరి కొందరు ఆ పరిస్థితిని తిట్టిపోసుకుంటుంటారు. ఇంకొందరు సమాజాన్ని అసహ్యించుకుంటారు. కానీ అతికొద్ది మంది మాత్రం భిన్నంగా ఆలోచిస్తారు. కలం పట్టో, గళం విప్పో, సమాజాన్ని మేల్కొల్పుతారు. అలాంటి వ్యక్తుల మార్గాన్నే అనుసరించ ప్రయత్నించారు 'మా' కథా సంపుటి రచయిత బా రహమతుల్లా. సమాజం పుట్టుక, పరిణామాలు, పరిస్థితులు, పాలనా విధానాలు ఇలా కారణాలేమైనా కావచ్చు. కానీ భారత సమాజంలో ఒక్కొకరి జీవన విధానం ఒక్కోలా ఉంటుంది. బహుముఖ పార్శ్వాల మానవ సమూహంలో, స్త్రీలు మరిన్ని సమస్యలు ఎదుర్కొంటున్నారు. అందులో, పేద మహిళలు, ముస్లిం మహిళల బతుకు చిత్రాన్ని కథా వస్తువుగా ఎంచుకున్నారు రచయిత. 'మా' లో మొత్తం పద్నాలుగు కథలున్నాయి. ఒక్కో కథలో ఒక్కో విధమైన గ్రామీణ, పేద కుటుంబాల జీవన పరిస్థితిని ఆవిష్కరించారు. ముఖ్యంగా 'అమ్మతనపు కమ్మదనాన్ని, ఆర్ద్రతని, కష్టాలని, సంవేదనలని' జీవన సాదృశ్య శిల్పంగా మలచడంలో రచయిత సఫలీకృతమయ్యారు. "మా నాయిన మబ్బులోనే బండికట్టుకుని వెళ్లేవాడు. సరుకులు ఎక్కించుకొని, నిండుబండిని నేరుగా తోలుకొచ్చి మా ఇంటి సందు మలుపు దగ్గర ఆపి, నాస్తా చేసి, సత్తు నీటిలో అన్నం తీసుకుపోయేవాడు. నాస్తాగా కట్‌పానీ కుండలో వేసుంచిన రాత్రన్నం పెట్టేది అమ్మ. లేదంటే సద్దన్నంలో గొడ్డుకారం వేసి పెట్టేది" 'మా' కథలో రచయిత చెప్పిన ఈ మాటలు ఒక గ్రామీణ పేద ముస్లిం కుటుంబంలోని పరిస్థితిని కళ్లకు కడుతుంది. కిరాయికి



మా
బా రహమతుల్లా కథలు
వెల : 50/-, పేజీలు : 118
ప్రతులకు :
పాలపిట్ట బుక్స్
16-11-20/6/1/1
403. విజయసాయి రెసిడెన్సీ
సలీమ్ నగర్, మలక్‌పేట్
హైదరాబాద్ - 500036
ఫోన్ : 9848787284

ఎడ్ల బండి తోలుకునే ఒక పేద కుటుంబంలో అమ్మ (రొఖయ)పాత్ర ఎంతటి మహోన్నతమైందో, ఎన్ని కష్ట నష్టాలకు ఓర్చుకొని, సర్దుకొని బతుకు బండిని ముందుకు నడుపుతుందో ఈ కథ చదివిన వారెవరికైనా అర్థమౌతుంది. ఒక కుటుంబ జీవితాన్నంతా ప్రత్యక్షంగా చూసిన అనుభూతి కలుగుతుంది. ఇక రెండవ కథ 'చాంద్ కీ ఈద్' లో కార్ఖానాలో పనిచేసే మెకానిక్ పిల్లల ఆకలిపోరు గురించి చెప్పిన ఒక సందర్భం నేటికీ మెకానిక్ షెడ్డుల్లో మగ్గుతున్న సాయిబుల పిల్లల ఇబ్బందుల్ని కళ్లకు కడుతుంది. "భర్త వదిలేసినప్పుడు తను విషం పుచ్చుకొని, పిల్లలకు కూడా ఇచ్చి చావాలనుకున్న సత్యవతిని ఒక సంఘటన పూర్తిగా మార్చేస్తుంది. అబలత్వం స్థానంలో సమన్వయం, నమ్మకం, విశ్వాసం ఏర్పడి బతుకుపోరుకు మళ్లీ సిద్ధమైన తీరు సృష్టిముద్ర కథ ద్వారా తెలుసుకోవచ్చు. 'ఎడారి గులాబి', 'నర్గిస్', 'బుచ్చిగాని బాగోతం', 'అమ్మీజాన్' కథలు మాతృమూర్తుల గొప్పదనాన్ని చాటి చెబుతాయి. 'ప్లీజ్ వద్దు' కథ వర్కింగ్ ఉమెన్ జీవితంలోని ఒక కోణాన్ని తెలియజేస్తుంది. 'ఏకాంత', 'భూ లక్ష్మీ' కథల్లో స్త్రీ లోకం ఎదుర్కొంటున్న మరో సమస్యల పార్శ్వం కన్పిస్తుంది. 'కైసరున్నిసా బేగమ్' కథలో వెంటాడే మత ఛాందస ఛాయలకింద ఒక మహిళ ఆత్మఘోషలోంచి, ఆత్మ స్థైర్యంలోకి అడుగిడిన సన్నివేశం కళ్లకు కడుతుంది. ఇవేగాక ఇందులోని ప్రగతి, చిట్టితల్లి చిన్నారి అనేవి కవితలు కూడా చక్కటి సందేశాన్నిస్తాయి. మహిళలు, అందులోనూ మాతృమూర్తుల వాత్సల్యాన్ని, సంవేదనల్ని, సంఘర్షణల్ని, సమస్యల్ని, కళ్లకు కట్టే జీవన సాదృశ్యమే 'మా'.

- జావెద్



బలివాడ కాంతారావు
కథలు
వెల : 125/-,
పేజీలు : 260
ప్రతులకు :
విశాలాంధ్ర బుక్ హౌస్
అబిడ్స్, సుల్తాన్ బజార్,
హైదరాబాద్.
విజయవాడ, విశాఖపట్నం,
అనంతపురం, కరీంనగర్,
తిరుపతి,
గుంటూరు,హన్మకొండ,
కాకినాడ, ఒంగోలు, శ్రీకాకుళం.

స్వీకారం



ఇండియా టుడే!
(కవితా సంపుటి)
ఎస్.వివేకానంద
వెల : 50/-,
పేజీలు : 164
ప్రతులకు :
ఎస్.వివేకానంద
వసుంధరా పబ్లికేషన్స్
ఇ.నెం.11-3-34/9
రోడ్ నెం.15, శ్రీ వెంకటేశ్వరా కాలనీ
సరూర్ నగర్,
హైదరాబాద్- 500035
ఫోన్ : 040- 24046436.



కథ

దాగుడు మూతలు



"ఈరోజు నా కేరాఫ్ అడ్రస్ మీద నీకు ఒక ఉత్తరం వచ్చింది" అని హరి దాన్ని తన ప్రాణ స్నేహితుడు సుమన్ చేతికిచ్చాడు. ఆ వుత్తరం చదివి సుమన్ "వార పత్రికలో నేను రాసిన గమ్యం అనే సీరియల్‌ను మెచ్చుకుంటూ ఒక అభిమాని రాసింది" అన్నాడు.

"రాసింది అంటున్నావ్, ఎవరామె?"

"మా ఇంటి యజమాని కూతురు ఉష"

"అయితే నా కేరాఫ్ అడ్రస్ మీద తేజ అని నీ కలం పేరుకు ఆమె వుత్తరాలు రాసే అవసరం లేకుండా నువ్వే ఆ రచయితవని చెప్పొచ్చు కదా!"

"నా రచనలలో మొదటి సీరియల్ గమ్యం గురించి ఆమె ప్రశంసిస్తూ రాసింది. నేను భవిష్యత్తులో చేయబోయే రచనల మీద కూడా ఆమె అదే అభిమానం చూపుతుందని నిర్ధారణ అయ్యేవరకు నను అమె అభిమాన రచయిత తేజ అని ఆమెకు తెలియకూడదని ఆ వుద్దేశం"

"అంటే ప్రస్తుతం నువ్వు ఆమె ఇంట్లో అద్దెకు వున్న సుమన్‌గానే తన దృష్టిలో ఉంటావన్న మాట. నీ ఇష్ట ప్రకారమే కానీ" అన్నాడు హరి.

ప్రతి రోజు ఆఫీసు నుండి ఇంటికి తిరిగివచ్చే దారిలో సుమన్ తన స్నేహితుడు హరిని కలుసుకుంటాడు.

"హలో సుమన్ గారూ" అంటూ పలకరించింది ఉష అప్పటికే ఇంటికి తిరిగి వచ్చిన సుమన్‌ని. అతను ఆ ఇంట్లో అద్దెకు చేరి వారం రోజులే అయింది.

"మా ఇంట్లో మీకు అన్ని సౌకర్యాలు సరిగ్గా వున్నాయా లేవా అని మా నాన్నగారు మిమ్మల్ని అడగమన్నారు" అంది ఉష.

"ప్రస్తుతం అన్ని సౌకర్యాలు బాగానే వున్నాయి. ఏదైనా అవసరమైతే మీకు చెప్తాను"

"ఒకే. అన్నట్లు మీకు వారపత్రికలు, మాస పత్రికలు చదివే అలవాటుందా?" కుతూహలంగా అడిగింది ఉష.

నాకు ఆ అలవాటు అసలు లేదండి. నా ఆఫీస్ పనే నాకు సరిపోతుంది. పైగా పత్రికలంటే ఏ మాత్రం ఇంట్రస్ట్ లేదు. వార్తా పత్రికలు మాత్రం చదువుతాను" అన్నాడు ఆసక్తి కనపరచకుండా.

"తేజ అని ఒక గొప్ప రచయిత గమ్యం అనే సీరియల్‌ను చాలా అద్భుతంగా రాశారు. దాన్ని మీరు చదివితే, ఇక ముందు ఆయన రచనలన్నీ విడిచిపెట్టకుండా చదువుతారు"

"తేజ గారు అంతబాగా రాస్తారా?"

"ముమ్మాటికీ. ఆయన రాసిన ఈ సీరియల్ ఇప్పటికి ఆరు వారాలు పూర్తయింది. నా తృప్తి కోసమైనా దాన్ని మీరు తప్పకుండా చదవాలి" అని వెంటనే లోపలికి వెళ్లి ఆరు వార పత్రికలు తెచ్చి అతని చేతికిచ్చింది.

తన సీరియల్ గురించి ఆమె అంతగా మెచ్చుకోవడం అతనికి చాలా సంతోషాన్ని కలిగించింది. కానీ ఆ సంతోషం బయటకు కనిపించకుండా "సరే, మీరంతగా చెప్తున్నారు కాబట్టి ఈ రాత్రి వీలు చూసుకుని ఆ గమ్యం సీరియల్ చదవటానికి గట్టిగా ప్రయత్నిస్తాను" అన్నాడు.

ఉష మర్నాడు ఉదయం సుమన్ రూంకి వచ్చి "రాత్రి మీరు ఆ సీరియల్ చదివారా" అని చాలా ఆత్రుతగా అడిగింది.

"చదివానండి. అది మీరు చెప్పినంత గొప్పగా లేదు. ఆ సీరియల్ కథనే ఏ గమ్యం లేకుండా రాసినట్లుగా వుంది. తేజ అనుభవం లేకుండా రాసినట్లుగా వుంది. తేజ అనుభవం లేని రచయితలా వున్నాడు. ఆ సీరియల్ చదివి నా విలువైన టైం వృధా చేసుకున్నాను" అన్నాడు.

అతని మాటలకు ఆమెలోని ఉత్సాహమంతా నీరు కారిపోయింది. కోపంతో ఆమె ముఖంలోని పచ్చని రంగు ఎరుపుగా మారింది.

"నాకు మాత్రం గమ్యం సీరియల్ బ్రహ్మాండంగా వుంది" అని మరొక మాట మాట్లాడకుండా వెళ్లిపోయింది. సుమన్ జరిగిన దానికి నవ్వుకున్నాడు. ఆరోజు సాయంత్రం ఆఫీసు నుండి తిరిగి వస్తూ దారిలో హరి ఇంటికి వెళ్లి సుమన్ తనకు ఉషకు మధ్య గమ్యం సీరియల్ గురించి జరిగిన సంభాషణంతా వివరంగా చెప్పాడు.

"పాపం నిన్నంతగా అభిమానిస్తున్న ఆ ఉషని ఎందుకు బాధపెడతావు?" అన్నాడు హరి.

"కారణం నీకు ముందే చెప్పానుగా! నేను ఆమెతో ఎంత వ్యతిరేకంగా మాట్లాడితే అమె అభిమానం అంత ఎక్కువగా బయటపడుతుందని"

"మాటల్లోపడి చెప్పలేదు. ఈ రోజు ఆమె దగ్గర నుండి నీకు మరో వుత్తరం వచ్చింది"

సుమన్ ఆ వుత్తరం తీసుకుని చదివాడు. నేను రచించిన జీవితపు విలువలు అనే కొత్త సీరియల్ ప్రారంభంలోనే చాలా ఆసక్తికంగా వుందని, పత్రికల్లో ప్రచురణ అయిన వెంటనే రాసింది" అన్నాడు సుమన్ సంతోషంగా.

"ఆమె వ్యవహారం చూస్తుంటే నువ్వే తేజ అని తెలిస్తే ఆమె నిన్ను వదిలిపెట్టదని ఖాయంగా చెప్పగలను. ఇంతకీ ఆమెకు పెళ్లయిందా?"

"కాలేదు"

"అందంగా వుంటుందా?"

"బంగారపు బొమ్మ"

"అయితే నీ రొట్టె విరిగి నేతిలో పడింది. నీ రచనలతో ఆమె అభిమానం పూర్తిగా పొందుతావ్. నువ్వెవరివో తెలిస్తే ఆ అభిమానం ప్రేమగా మారుతుందనడంలో కొంచెం కూడా అనుమానం లేదు"

"మా ఇద్దరి గురించి నీ ఆలోచనలెక్కడికో వెళ్లిపోతున్నాయ్. నా రచనల మీద అభిమానం నా మీద ప్రేమగా మారడం వాస్తవ జీవితంలో అంత తేలిక కాదు"

నాలుగు రోజుల తర్వాత తేజకు ఉష రాసిన వుత్తరాన్ని హరి అతనికిచ్చాడు. అందులోని వివరాలు సుమన్‌కు సంతోషంతో కూడిన ఆశ్చర్యాన్ని కలిగించాయి. అతను ఉండబట్టలేక ఆ వివరాలను పైకి చదివాడు.

"తేజ గారికి నా నమస్కారాలు. మీ రచనలలో మీరచనా సమర్థతను, వాటి ద్వారా వెల్లడి అయిన మీ వ్యక్తిత్వం కారణంగా నేను మిమ్మల్ని మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నాను. మీతో కల్సి జీవితాన్ని పంచుకోగలిగితే అది నా అదృష్టంగా భావిస్తాను.

ఇట్లు

ప్రేమతో

మీ అభిమాన పాఠకురాలు

ఉష.

జీవిత విలువలు సీరియల్ కథ ఆరు వారాలకి పూర్తి అయింది. ఆ సీరియల్ వున్న ఆరువారాల పత్రికలు సుమన్ చేతికిచ్చి "తేజగారు రచించిన జీవితపు విలువలు అనే సీరియల్ మీకు గ్యారంటీగా నచ్చి తీరుతుంది" అంది ఉష నమ్మకంగా. సుమన్ కొంచెం కూడా ఉత్సాహం కనపరచకుండా "సరే, ఈ సీరియల్ కూడా చదివి చూస్తాను" అన్నాడు. మర్నాడు ఆమె అతని వద్దకు వచ్చి "జీవితపు విలువలు ఎలా వుంది? మీకు చాలా నచ్చిందని అనుకుంటున్నాను" అంది.

"మీరు బలవంతపెట్టారని మొహమాటానికి చదివాను. నాకు అందులో ఏ విశేషమూ కనపడలేదు. అసలు జీవిత విలువలంటే తేజాకి సరైన అవగాహన లేదని తెల్సింది"

ఉషకి కోపం తారాస్థాయికి చేరుకుంది. "సాహిత్యం అంటే ఆసక్తి లేకుండా, కేవలం ఆఫీసునే అంటిపెట్టుకునే మీలాంటి వారిని తేజగారి మంచి సీరియల్స్ చదవమనడం నాదే బుద్ధి తక్కువ. ఇక నుండి ఎన్నడూ మీదగ్గర ఆయన పేరెత్తను. ఆయన రచనలు చదవమని మిమ్మల్ని అడగను. ఆ మహా రచయిత రచనలను చదవటానికి అర్హత, అదృష్టం వుండాలి'

"తేజ గురించి మీ ఒక్కరికే అంతా తెల్సినట్లు మాట్లాడుతున్నారే!" అన్నాడు కోపం నటిస్తూ.

"ఆయన గురించి మీకు ఏమాత్రం తెల్సినా మీరిలా మాట్లాడరు" అంది ఉష కోపం వెళ్లగక్కుతూ.

"తేజ గురించి మీకు పూర్తిగా తెలిస్తే మీరూ ఇలా మాట్లాడరు" అన్నాడు సుమన్. ఉష విసురుగా వెళ్లిపోయింది. ఆమెతో చివరిగా అన్న మాటలకు అతను నవ్వుకున్నాడు. జీవితపు విలువలు సీరియల్ గురించి ఉషతో జరిగిన సంభాషణ సుమన్ ఆ సాయంకాలం హరికి వివరించాడు. హరి నవ్వుతూ "నాకు నీ మీద కోపం వస్తోంది. ఆమెపై జాలి కలుగుతోంది" అని ఆమె రాసిన మరో వుత్తరాన్ని సుమన్‌కి ఇచ్చాడు హరి. ఆ వుత్తరం చదివినప్పుడు సుమన్ మొహంలో ఆశ్చర్యం కనపడింది.

"ఆమె ఏం రాసింది?" అడిగాడు హరి.

"నాకు అభ్యంతరం లేకపోతే నాకు వివాహం అయిందా లేదా అని ఆమెకు తెల్సుకోవాలని వుందిట. నా ఫొటోను కూడా వీలైతే తనకు పంపమంటుంది" అన్నాడు సుమన్.

హరి నవ్వుతూ "నేను మొదట్లోనే చెప్పాను కదా! నీమీద ప్రేమ ఉండబట్టే వారానికి మూడు, నాలుగు వుత్తరాలు నీకు రాస్తోంది. పైగా నీ వివాహం అయిందా అని అడిగి, నీ ఫొటోను కూడా చూడాలని కోరుతోంది. ఇంతకీ నువ్వేం రాద్దామనుకుంటున్నావ్. నీ ఫొటోను ఆమెకు పంపిస్తావా?" అన్నాడు.

"తేజ అని కా కలంపేరుతో నాకింకా వివాహం కాలేదని నిజమే రాస్తాను. అసలు నేనెవరో ఆమెకు తెలిస్తే కదా! నా ఫొటోను పంపించను. దాన్ని పంపిస్తే నేనే తేజ అని ఆమెకు తెలిసిపోతుంది. నా ఫొటో ఏదీ రెడీగా లేదని, ఫొటో తీయించుకునే తీరిక లేదని రాస్తాను"

"కానీ ఏదో ఒక రోజు నువ్వు ఈ ముసుగులోంచి బయటపడక తప్పదు"

"సాగినంతకాలం ఈ దాగుడుమూతలు నడిపిస్తాను"

నాలుగు రోజుల తర్వాత తేజకు ఉష రాసిన వుత్తరాన్ని హరి అతనికిచ్చాడు. అందులోని వివరాలు సుమన్‌కు సంతోషంతో కూడిన ఆశ్చర్యాన్ని కలిగించాయి. అతను ఉండబట్టలేక ఆ వివరాలను పైకి చదివాడు.

"తేజ గారికి నా నమస్కారాలు. మీ రచనలలో మీరచనా సమర్ధతను, వాటి ద్వారా వెల్లడైన మీ వ్యక్తిత్వం కారణంగా నేను మిమ్మల్ని మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నాను. మీతో కల్సి జీవితాన్ని పంచుకోగలిగితే అది నా అదృష్టంగా భావిస్తాను.

ఇట్లు

ప్రేమతో

మీ అభిమాన పాఠకురాలు

ఉష.

"ఇక నీకు గ్రీన్ సిగ్నల్ పడినట్టే. నీ ఫొటోను చూడకపోయినా, తేజ రూపంలో నీ అందచందాల గురిచి తెలియకపోయినా నువ్వే తన భర్త కావాలని నిన్నే ఆరాధిస్తున్న ఉష నీ భార్య అయితే అమె కంటే నువ్వే ఎక్కువ అదృష్టవంతుడివి" అని సుమన్‌ని ప్రోత్సహిస్తూ అన్నాడు హరి.

మరి కొంత కాలం గడిచింది. ఉష ఎదుట సుమన్ అజ్ఞాత రచయితగానే కొనసాగుతున్నాడు. సంక్రాంతి నవలల పోటీలో సుమన్ రచించిన దాగుడుమూతలు అనే నవలకు ప్రథమ బహుమతి ఇరవైఅయిదు వేల రూపాయలు వచ్చినట్లుగా సంక్రాంతికి వెలువడిన ప్రత్యేక సంచికలో ప్రకటించారు. ఆ ప్రకటనలో అతని ఫొటోతో పాటుగా అతని కలం పేరు తేజ అని అతని అడ్రస్ కూడా వుంది. వీటిని చూసిన మరుక్షణం ఉష హృదయంలో రకరకాల భావోద్రేకాలు చోటుచేసుకున్నాయి. మొదటగా తన అభిమాన రచయిత తేజ రాసిన నవలకు ప్రథమ బహుమతి వచ్చిందని పట్టరాని సంతోషం, రెండవది కోపోద్రేకం. తమ ఇంట్లోనే అద్దెకుంటూ తనే తేజ అని చెప్పకుండా అతని రచనలకు వ్యతిరేకంగా మాట్లాడి తనను ఆట పట్టించినందుకు. చివరిగా మూడవది కన్నెసిగ్గు ఆమెను ఆవహించింది. అతని ఫొటో చూడాలని, అతన్ని వివాహం చేసుకోవాలని కోరుతూ ఉత్తరాలు రాసినందుకు. కొంత సేపు తటపటాయించి తనకు సుమన్‌కు మధ్య అడ్డుగా వున్న సిగ్గు తెలను చీల్చుకుని ఇంక ఏమాత్రం ఆగలేక తను ఇంతకాలంగా అభిమానించి ఆరాధించి తన జీవిత భాగస్వామిగా హృదయంలో నిలుపుకున్న సుమన్ రూపంలో వున్న తేజను చూడడానికి వెళ్లింది.

"కంగ్రాచ్యులేషన్స్ తేజగారూ" అంది ఉష.

ఆమె నోటినుండి తేజగారు అనే సంబోధన వినగానే సుమన్ ఉలిక్కిపడ్డాడు.

"ఈ పత్రిక చూడండి తేజాగారూ" అంటూ అతని ఫొటోతో వున్న వార పత్రికను అతని చేతికిచ్చింది. సుమన్ ఆ పత్రికను అంతకు ముందే చూశాడు. ఉష కొంటెగా నవ్వుతూ "మీరు రచించిన దాగుడు మూతలు నవల మీకు తప్పకుండా నచ్చితీరుతుంది" అంది.

తనే తేజ అని తెలిసిపోయిందని గ్రహించిన సుమన్ "తప్పకుండా నచ్చి తీరుతుంది" అని ఆమెతో కల్సి నవ్వాడు. "మీరు నా రచనలన్నింటినీ చాలా అభిమానించడమే కాకుండా నాతో జీవితం పంచుకుందామని ఉద్దేశించడం కూడా నాకు చాలా సంతోషాన్ని కలిగించింది" అన్నాడు సుమన్.

ఆమె ముఖం సిగ్గుతో ఎర్రబడింది.

"నా రచనలను మీరు ఎంతగా అభిమానిస్తున్నారో తెల్సుకోడానికే ఇంతకాలం మీతో వాటి గురించి వ్యతిరేకంగా మాట్లాడాను. మీకు బాధ కలిగితే క్షమిచండి" అన్నాడు సుమన్. ఆమె సిగ్గునుండి బయటపడి "అప్పుడు మీ మాటలకు నిజంగానే బాధపడ్డాను. కానీ మీరే ఆ తేజగారు అని తెలిశాక మీరు నన్ను కేవలం ఆట పట్టించారని తెల్సింది. ఇప్పుడు నాకు ఆ బాధ లేదు" అంది.

ఉష తల్లిదండ్రులకు ఆమె ఒక్కతే కూతురు. అమె అంటే వాళ్లకి అతిగారాబం. ఆమె కోరిక ప్రకారం వాళ్లు సుమన్‌తో ఆమె వివాహం వైభవంగా జరిపించారు. హరి ఉషతో "ఇదిగో చెల్లెమ్మా, మా సుమన్ అసాధ్యుడు. దాగుడు మూతలు నవలలో తను రాసినట్లు నిజ జీవితంలో కూడా దాగుడు మూతలు ఆడతాడు. వాడి విషయంలో నువ్వు జాగ్రత్తగా వుండాలి" అని నవ్వాడు. సుమన్, ఉష కూడా అతనితో కల్సి నవ్వారు.

"మీ శ్రీవారిని సుమన్ అని పిలుస్తావా లేక తేజ అని పిలుస్తావా?" హరి అడిగాడు ఉషని.

"ఈ రెండు పేర్లలో దేనితోనూ పిలవను. ఏవండీ అని పిలుస్తానన్నయ్యా" అంది ఉష సిగ్గుపడుతూ.

"సెభాష్ చెల్లెమ్మా" అన్నాడు హరి సంతోషంగా...

- కూచిభట్ల శ్రీనివాస శాస్త్రి

మనిషికి విజ్ఞానాభిలాష ఎక్కువ. నూతనాంశాలపట్ల ఆసక్తి, కొత్త ప్రాంతాలను సందర్శించాలనే కోరిక అనంతం. అన్వేషించి... ఆవిష్కరించడంలోనే మనిషి ఎదుగుదల దాగుంది. ఈ తపనే అతన్ని ముందుకు నడుపుతోంది. ఈ అభిరుచినే ఆధారంగా మలుచుకున్నాయి పర్యాటక సంస్థలు. నేడు ప్రపంచవ్యాప్తంగా పర్యాటకంపై కోట్ల వ్యాపారం జరుగుతోంది. వందల వేల కొద్దీ పర్యాటక సంస్థలు పుట్టుకొచ్చాయి. లక్షలకొద్దీ హోటళ్లు, కాటేజీలు వెల్లువెత్తాయి. అందంగా, ఆసక్తిదాయకంగా కనిపించిన ఏ అంశాన్నీ పర్యాటకరంగం వదల్లేదు. ఆ ప్రాంతాన్ని ఆక్రమించుకుని సొమ్ము చేసుకుంటున్నాయి. లాభాలు వీరు దండుకుంటుంటే మరి నష్టం ఎక్కడ జరుగుతోంది?

నాగరికుల ఆటవిక న్యాయం

-కె.అరుణ

పర్యాటకులను ఆకట్టుకోవాలంటే... ఆయా ప్రాంతాలలో ప్రసిద్ధిచెందిన గుళ్లూ గోపురాలుండాలి. లేదంటే అందమైన సముద్రతీరాలు, అచ్చెరువొందే కొండలు, ఆహ్లాదపరిచే జలపాతాలు, సెలయేళ్లు, వింతగొలిపే రకరకాల ప్రాణులు, ప్రకృతి రమణీయత, ఆయా ప్రాంతాల సంస్కృతి, సాంప్రదాయాలు, వేషభాషలు వగైరా... వగైరా. ఇవన్నీ స్థానిక ప్రజలకు అతి మామూలుగా అనిపించినా చూసేవారిని మైమరపిస్తాయి. సో, లాభం ఇబ్బడిముబ్బడిగా వుంటుందనడంలో సందేహంలేదు. పెద్ద పెద్ద స్టార్ హోటళ్లలో విలాసంగా సేదతీరే వారికోసం కొన్ని అదనపు సదుపాయాలుంటాయి. ఆయా ప్రాంతపు సంస్కృతిని ప్రతిబింబించే నృత్యాలు వారి యెదుట ప్రదర్శించబడతాయి. కులాసాగా తింటూ, 'తాగుతూ' వీక్షిస్తున్న(!) పర్యాటకులు ఆ నృత్యాలను ఆస్వాదిస్తారు, అభినందిస్తారు. కొండొకచో వారితో కలిసి నర్తిస్తారు. ఆ జ్ఞాపకాలు సన్నిహితులకు చూపడానికి ఫోటోలు దిగుతారు. దీనిద్వారా అక్కడి పర్యాటక సంస్థలు, రిసార్టులు, హోటళ్లు ఆయా ప్రాంతాల సంస్కృతి పరిరక్షిస్తున్నారనుకుంటే పొరపాటు. వారు కేవలం దాన్ని సొమ్ము చేసుకుంటున్నారంతే! కొన్ని ప్రదేశాల్లో టూరిజం సంస్థలు ప్రత్యేక ప్యాకేజీలిస్తాయి. పర్యాటకులు అక్కడి గ్రామీణులతో కలిసి కొన్ని రోజులు గడపొచ్చు. దానిద్వారా వారి ఆహారపుటలవాట్లు, వేషభాషలు దగ్గరినుంచి గమనించొచ్చు. ఇది కూడా సమర్థనీయమే! మరి వైల్డ్‌లైఫ్ సఫారీ తెలుసుగా! మామూలుగా జూలో బంధించే పులులు, సింహాలు, ఏనుగులు చూస్తే మజా రాదు. ఎందుకంటే, వాటిలో జీవమనేది భూతద్దంలో వెతికినా కనిపించదు. కానీ వైల్డ్‌లైఫ్ సఫారీలో అయితే అడవుల్లో స్వేచ్ఛగా తిరుగాడే జీవజాలాన్ని దగ్గరినుండి చూడొచ్చు. ఆశ్చర్యానందాల మేళవింపుగా అనుభవాలను సొంతం చేసుకోవచ్చు. ఇవన్నీ పర్యాటకరంగం పర్యాటకులకోసం చేసే ఫీట్లు, పడే పాట్లు. ఇప్పుడవన్నీ పాతపడిపోయాయి. ఎప్పటికప్పుడు కొత్తదనాన్ని అందించకుంటే సందర్శకులను ఆకర్షించడం కష్టం. మరి కొత్తగా ఏమున్నాయి? డబ్బుమీద యావ, చేసే వ్యాపారంపట్ల భక్తి(!) శ్రద్ధ వుండాలేగానీ ఐడియాలకు కొదవా? అలాగే పర్యాటక సంస్థలకూ ఐడియాలొచ్చాయి. దాని ఫలితమే తమ చుట్టూ గిరిగీసుకున్న గిరిపుత్రుల జీవితాల్లోకి చొచ్చుకుపోయి వారి జీవనాన్ని, తీరుతెన్నులను కాంచడం!

అండమాన్, నికోబార్‌లోని కొన్ని పర్యాటక సంస్థలు అక్కడి అభయారణ్యాలలో ఏకాంతంగా నివసించే గిరిజనులను, వారి జీవన విధానాన్ని దగ్గరగా చూపుతామని చెప్పి పర్యాటకులను ఆకర్షిస్తున్నారు. ఇందుకోసం రంగం సిద్ధంచేశారు. అనుమతిలేని చిక్కనైన అరణ్యంలో రహదారి నిర్మించారు. వాహనాల ద్వారా పర్యాటకులను అక్కడకు తీసుకెళ్తున్నారు. వంటిపై నూలుపోగు లేకుండా తిరిగే అడవిబిడ్డలను చూపుతూ తమ జేబులు నింపుకుంటున్నారు.

అక్కడున్న వారు మామూలు గిరిజనులు కాదు. మనుషులతో ఎలాంటి సంబంధంలేకుండా నాగరిక ప్రపంచానికి బహు దూరంగా జీవిస్తున్నవారు. అడవితల్లినే తమ లోకంగా భావిస్తున్నవారు. వారే 'జారవాలు'. వీరిది అసాధారణ చరిత్ర. 55,000 యేళ్లకు పూర్వం ఆఫ్రికానుంచి తరలివచ్చిన జాతి సంతతి వీరు. వారి వేషభాషలు, అలవాట్లు, సాంప్రదాయాలు అన్నీ వేరు! మరొకరి పొడ వీరికస్సలు కిట్టదు. వారు బైటి జనబాహుళ్యంలోకి అడుగుపెట్టరు, మరొకరిని తమ వద్దకు రానివ్వరు. ప్రస్తుతం వారి జనాభా 350 మాత్రమే! వారు పందులు, తొండలు, చేపలను వేటాడి ఆహారంగా తీసుకుంటారు. ఇందుకు విల్లంబులే వారి ఆయుధాలు. ఇవికాక ఆహారంకోసం పళ్లు, గింజలు, తేనెపైనే ఎక్కువగా ఆధారపడతారు.

అలాంటివారి గురించి అక్కడి పర్యాటక సంస్థలు "దక్షిణ అండమాన్‌లోని బారతాంగ్ దీవులలోని దట్టమైన అడవులలో జీవించే జారవాలను చూడాలంటే విచ్చేయండి!" అని ప్రకటనలు గుప్పిస్తున్నారు.

ఇదోరకంగా మానవహక్కులకు భంగం కలిగించడమే. అంతేకాదు, ఆయా జాతులను ప్రమాదపుటంచులలోకి తోసెయ్యడమే. జారవాలు 55,000యేళ్లుగా ఆ అడవులలో జీవిస్తున్నారు. ఆ చిక్కటి అభయారణ్యాలు వారికే సొంతం. వారు మాత్రమే సంచరించే ప్రపంచం. కానీ వారి అభీష్టం 1998లో రహదారి నిర్మించే వరకే చెల్లింది. ఈ పరిణామంతో వారి జీవితమే తల్లక్రిందులైంది. ఆఖరికి వారి మనుగడకే ప్రశ్నార్థకంగా మారింది.

ఏ విధంగా న్యాయం?



అది గిరిజనులకే సొంతమైన భూమి. వారి ప్రపంచం. అటువంటి ప్రదేశంలో అడుగుపెట్టి అక్కడ నివసించేవారినే జూలో జంతువుల్లా చూపి వ్యాపారం చేయడం మానవత్వం అనిపించుకోదు. జంతువుల ద్వారా వచ్చే ప్రమాదాలు తప్ప ఇప్పటిదాకా వారు మరోటి యెరుగరు. అలాంటిది నేడు వారి జనాభాలో సగం సంఖ్య తగ్గిపోయింది. బైటి పర్యాటకుల ద్వారా ప్రబలిన వ్యాధులే ఇందుకు కారణం.

2002లోనే ఈ ప్రమాదాన్ని గుర్తించిన సుప్రీంకోర్ట్ ఆ రహదారిని మూసెయ్యమని చెప్పింది. కానీ ఇప్పటికీ ఆ దారి తెరిచే వుంది. ఇప్పుడు అండమాన్ ప్రభుత్వం పర్యాటక సంస్థలు గిరిజనులను ప్రచారాస్త్రాలుగా వాడుకోవడం చట్ట విరుద్ధమని ప్రకటన జారీచేసింది. వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవడంకోసం గిరిజనులను పావులుగా ఉపయోగించుకోవడం నేరమని చెప్పింది. దీని తరువాత నాలుగు సంస్థలు ఆ ప్రకటనలను విరమించుకున్నా, మరో నాలుగు అదే పంథాలో నడుస్తున్నాయి. పర్యాటకులకు వీలుగా వుండేలా బేర్‌పుట్ అనే పర్యాటక సంస్థ జారవాలు నివసించే ప్రాంతానికి అతి సామీపంలోనే ఎకో- రిసార్టులను నిర్మించింది. ఇందుకోసం హైకోర్టునుండి అనుమతి తీసుకుంది. దీన్ని మిగతా హోటళ్లూ అనుసరించనున్నాయి.

ఈ జనవరిలో అక్కడి 'బో' జాతికి చెందిన ఆఖరి వ్యక్తి మరణించాడు. 19వ శతాబ్దంలో అక్కడికెళ్లిన బ్రిటీష్‌వారినుండి వ్యాపించిన వ్యాధులే ఆ జాతి అంతరించడానికి కారణం. వారితోపాటూ వారి భాష, సంస్కృతి అన్నీ అంతరించాయనే చెప్పాలి. ప్రపంచంలోని అతి పురాతన భాష వారిదే! ఇదే ప్రమాదం రేపు తమకు ఎదురవుతుందనే భయం అటు జారవాలకు, ఇటు పర్యావరణ శాస్త్రవేత్తలకూ వుంది. కానీ ఆయా పర్యాటక సంస్థలనుండి కనీస మానవత్వ స్పందన కరువైంది.

ఈ మార్పు ఏ వైపు?

తమదైన లోకంలో... చిక్కనైన కొండాకోనల్లో... తమకే సొంతమైన సంస్కృతీ సాంప్రదాయాల నడుమ ఏకాంతంగా జీవించడానికే ఇష్టపడని జారవాలు నేడు పర్యాటకుల కారణంగా 'రోడ్డు'పైకి వస్తున్నారు. కానీ ఈ మార్పు వారి అభివృద్ధికి కాక, పతనానికి దారితీయడం విషాదం. జారవాలు అదనపు ఆకర్షణగా భావించిన పర్యాటకులు జారవాలను ఫోటోలు తీస్తున్నారు. 'జాలితో' స్వీట్లు, బిస్కట్లు వంటివి వారిపైకి విసురుతున్నారు. ఆ ఆహారపదార్థాలకోసం వారు ఎగబడుతుంటే, విచిత్రం

చూస్తున్నారు... వినోదం పొందుతున్నారు అచ్చం జూలో లాగానే! కొందరు సాహసికులు కొందరు ఖరీదైన కెమెరాలు పట్టుకుని "రాతియుగపు మనుషుల"ను చిత్రీకరించడానికి నడుం కడుతున్నారు.

ఇది నిజంగా అభివృద్ధేనా?

తమ సంస్కృతి నాశనమవడం ఎవరికీ మింగుడుపడదు. ఇదోరకంగా వారి బతుకులపై దాడి. లాభార్జనలో భాగంగా జరిగే దోపిడీ. ఏదైన ఆకర్షణీయంగా అనిపించి అక్కడికి అడుగుపెట్టారో దాన్నే నాశనం చేసే దిశగా పర్యాటకం అడుగులేస్తుంది. జాతులను అంతంచేసే దిశగా జరుగుతున్న ఈ అభివృద్ధి ఏ విధమైన అభివృద్ధి? దట్టమైన అడవుల్లో జీవించే వారిని బైటికి లాగి... వారిని లేనిపోని అలవాట్లు నేర్పి... ఇదే నాగరికత అని ఏమార్చి వారి మూలాలనే మార్చిపారేసే అభివృద్ధి నేడక్కడ కనిపిస్తోంది. వారి ప్రాంతాలలోకి జొరబడి... అక్కడి వనరులను దోచుకుంటూ వారిని ఆటబొమ్మలుగా మార్చి సొమ్ముచేసుకోవడం ఏ రకమైన అభివృద్ధి? చివరికి ఏదైతే వారిలో 'ప్రత్యేకత'గా గుర్తించారో అదే కనుమరుగైపోతుంది. వారి అస్తిత్వానికే భంగం వాటిల్లజేసే ఈ యత్నాలు ఎంతవరకూ క్షేమకరం?

వ్యాధులకు లోనై మరణించడమొక్కటే కాదు. జారవాలు అంతకన్నా ఎక్కువ ప్రమాదాలే ఎదుర్కొంటున్నారు. అది వారిలో బతుకుభయాన్ని నింపుతోంది. పర్యాటకుల కారణంగా వారు తాగుడుకు అలవాటుపడ్డారు. పర్యాటకులు 'దయతలిచి దానంచేసిన' మందుకు ఆ అడవిబిడ్డలు బానిసలవుతున్నారు. అలవాటుపడ్డ జారవాలు పర్యాటకుల వెనకపడి దీనంగా అర్థిస్తున్నారు. దేనికీ అర్థించడం తెలీని వారు నేడు వాహనాలవెంట పరుగులు తీస్తున్నారు. ఎవరిపైనా ఆధారపడని వారు నేడు పర్యాటకుల దయా దాక్షిణ్యాలకై అలమటిస్తున్నారు. దీన్నిబట్టే పర్యాటకం తీవ్ర రూపం తెలుస్తోంది.

ఇదోరకంగా ప్రకృతిని నాశనంచేయడమే! పర్యాటకులకు ఇతర జీవన విధానాలపట్ల ఆసక్తి, కుతూహలం వుండటం న్యాయమే! కానీ అది స్థానికుల అస్థిత్వానికే భరతవాక్యం పలకకూడదు.

ఒక్కటి మాత్రం నిజం! ఆటవికులు వారు కాదు, వారిని ఒళ్లంతా కళ్లు చేసుకుని చూస్తున్న పర్యాటకులు. దాన్ని సొమ్ము చేసుకునే పర్యాటక సంస్థలు. నిజానికి ఇదో రకం వ్యభిచారం. ఇక్కడ వ్యభిచారం చేస్తున్నది ఏమీ తెలియని అమాయకులు కాదు. పర్యాటక సంస్థలు. ఇదేం ఆటవిక న్యాయం? ★

ఈ దృష్టాంతాలే అందుకు సాక్ష్యాలు!

పర్యాటకం సంస్కృతిని నాశనం చేస్తోంది... స్థానిక ప్రజలను దోచుకుంటోందనడానికి కొన్ని ఉదాహరణలు...

దక్షిణ ఇథియోపియాలోని ఓమ్ లోయల్లో మర్సి అనే జాతి నివసిస్తోంది. వారి ఆచారం ప్రకారం అక్కడి స్త్రీలు కింది పెదవిపై గాటుచేసి గుండ్రని చెక్కను వుంచుకుంటారు. మెల్లమెల్లగా ఆ పెదవి సాగిపోతుంది. సాగుతున్నకొద్దీ చెక్క పరిణామాన్నీ ఆ మహిళలు పెంచుకుంటూ పోతారు. అది వారికి అలంకరణైతే... పర్యాటకరంగానికి ఇదో పెద్ద ఆకర్షణగా కనిపించింది. ఫలితం పర్యాటకులు అక్కడకు క్యూ కట్టారు. నేడక్కడ ఏదైనా వాహనం రాగానే చాలు, మర్సి ప్రజలంతా దాని చుట్టూ మూగుతారు. ఫోటో తీసుకుని డబ్బులిమ్మని వెంటపడతారు. వారిని చూసిన పర్యాటకులు గొప్ప అనుభూతికి లోనవుతారు! కానీ వారు?! స్వశక్తితో బతికేవారు కాస్తా నేడు బిచ్చగాళ్లుగా, దొంగలుగా మారారు. స్త్రీలు వ్యభిచారిణులుగా రూపమెత్తారు.

స్కాట్లాండ్‌కు 60 కిలోమీటర్ల దూరంలోని సెయింట్ కిల్డా అనే ప్రాంతానికి 1970లో కొన్ని మిషనరీలు పడవల్లో అడుగుపెట్టారు. కొన్నేళ్లకే అది పర్యాటకులతో కిక్కిరిసింది. వ్యాపారమయమైపోయిన సంస్కృతిలో ఇమడలేని అక్కడి ప్రజలు తలోదారీ చూసుకున్నారు. నేడు ఆ దీవిలో స్థానిక ప్రజలే లేరు.

అలాగే నమీబియాలోని హింబా అనే ప్రాంతం 1970లలో గొప్ప పర్యాటక కేంద్రం. నేడు హింబా ప్రజలంటే అర్థం తాగుబోతులు, బిచ్చగాళ్లు.

బర్మా థాయిలాండ్‌లోని ఓ జాతి మహిళల పరిస్థితీ ఇంతే! వారు తమ సంస్కృతిలో భాగంగా మెడలకు ఇత్తడి రింగులు ధరిస్తారు. చూడడానికి వింతగా అనిపించే ఈ సాంప్రదాయం ఎందరో పర్యాటకులను ఆకట్టుకుంది. పర్యవసానం అక్కడి ప్రజలు అన్నివిధాలా దిగజారిపోయారు.

ఏమేం వున్నాయి?

హాయ్... ఇదిగో మీ ఎదురుగా వున్న జీవిని చూడండి. ఎలా అనిపిస్తోంది? దాంట్లో కొన్ని ప్రాణుల భాగాలు కనిపిస్తున్నాయా? ఇంతకీ అవి ఏమేంటో చెప్పుకోండి చూద్దాం.

జవాబు: కంగారు పొట్ట, గుర్రం తోక, ఏనుగు కాళ్లు, ఎద్దు కొమ్ములు, పులి తల, ఎలుగుబంటి కాళ్లు.



ఎక్కడున్నాయోచ్!

పిడుగులూ... ఇక్కడో వేటగాడు వున్నాడు చూశారా? అతను వేటకొచ్చి చాలా సేపైంది. కానీ ఒక్క జంతువు కూడా కనిపించలేదు. ఎందుకో తెల్సా? అతను రావడం చూసి జంతువులన్నీ పొదల్లో దాక్కుండిపోయాయి. ఇంతకీ ఇక్కడ ఎన్ని జంతువులున్నాయి? ఎక్కడున్నాయి?

జవాబు : ఏనుగు, పులి, పాము, కంగారు, బాతు.

హా...హా

భయమా!

రాత్రిపూట ఓ వ్యక్తి ఒంటరిగా రోడ్డుమీద నడుస్తున్నాడు. జనసంచారమే లేదు. దాంతో అతనికి ఏ చిన్న శబ్దం వినిపించినా భయంతో ఉలిక్కిపడసాగాడు. ఈలోగా పోలీస్ ఎదురొచ్చాడు

వ్యక్తి: ఈ రోడ్డు చాలా భయంకరంగా వుందికదా సార్.

పోలీస్: అదేంలేదే. ఒకవేళ అదే నిజమైతే నేను ఇటుగా ఎందుకెళతాను?

బాల్కనీ

సినీ ఫీల్డ్‌లో పనిచేసే ఓ వ్యక్తి పంటి డాక్టర్ దగ్గరకెళతాడు

డాక్టర్: ఏ పన్ను బాగా నొప్పిగా వుందన్నారు?

వ్యక్తి: బాల్కనీలో కుడి వైపు నుంచి ఐదవ పన్ను.

రెండు టికెట్లు

(వృద్ధ దంపతులు సినిమాకి వెళతారు)



భర్త: టికెట్లు నువ్వే తీసుకో డియర్. నాకంటే కాస్త పెద్ద దానివిగా కన్పిస్తున్నావు.

భార్య:(కౌంటర్ దగ్గరకెళ్లాక పెద్దగా) రెండు టికెట్లు ఇవ్వండి. ఒకటి నాకు. ఒకటి నా వెనక నిలబడ్డ మా నాన్నగారికి.



భోజన సమయం

నేస్తాలూ...ఇక్కడో తిమింగలం కనిపిస్తోందికదా. దీనికి భోజన సమయమైంది. తిండి కూడా సిద్ధంగా వుంది. ఇంతకీ ఇక్కడ కనిపిస్తున్న ఐదు చేపల్లో ఏది దానికి ఆహారం కాబోతోందో చెప్పగలరా?

జవాబు: సి

నేర్చుకుందామా



అందరూ చదువుకున్నవాళ్లే

మన దేశంలో మొట్టమొదటిసారిగా పూర్తి అక్షరాశ్యతను సాధించిన ప్రదేశం ఏదో తెల్సా? కేరళలోని ఎర్నాకులం జిల్లా. ఇది పూర్తి అక్షరాశ్యతను సాధించినట్టు 1990 ఫిబ్రవరి 4న ప్రకటించారు.

పదిహేడేళ్లకే ఎంటెక్

ఎస్. చంద్రశేఖర్‌ది తమిళనాడు. తనకు పదిహేడేళ్లు. ఈపాటికి మామూలు పిల్లలైతే ఇంటర్మీడియట్ చదువుతుంటారు. కానీ ఈ పిడుగు మాత్రం ఎంటెక్ పూర్తిచేశాడు. భారతదేశంలో ఇంత చిన్నవయసులో అంత పెద్ద చదువు చదువుకున్న తొలి చిచ్చరపిడుగు వీడే. చెన్నైలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో (కంప్యూటర్ సైన్స్) గోల్డ్ మెడల్ సంపాదించాడు. మరో వింత ఏంటంటే... పన్నెండేళ్లకే స్కూలు విద్య పూర్తిచేశాడు.

రంగులు చిలకరిస్తే...

చిన్నారులూ... మీకు రంగులు అద్దడమంటే చాలా చాలా ఇష్టం కదా. అందుకే మీ ముందుకు ఈ బొమ్మను తీసుకొచ్చాం. ఇందులో తిరగబడిన ఆంగ్ల అక్షరం 'వి', ప్లస్, ఒక చుక్క, రెండు చుక్కల గుర్తులున్నాయికదా. వాటి స్థానంలో మేం చెప్పిన రంగులు అద్దండి. అప్పుడు మీకు ఓ బావగారు కనిపిస్తారు. మరి రెడీనా!

(+) : పసుపు, (.): నలుపు, (..) :ఎరుపు, (^) : బూడిద రంగు.

నాలుగు పేర్లేంటి?



ఒక జూలో నాలుగు జంతువులున్నాయి. వాటి పేర్లు వరుసగా డైజీ, శామ్, బాబ్, బస్టర్. అవి జీబ్రా, చింపాంజీ, ఏనుగు, చిలుక. బస్టర్ చింపాంజీ కంటే పెద్దది. జీబ్రా డైజీ కంటే చిన్నది. శామ్ కోటు మీద చారలు లేవు. ఇది ఏనుగు బోను పక్క బోనులో వుంటుంది. ఇంతకీ ఏ జంతువు పేరు ఏది?

ఫైన్ వేయలేదే!

ఒక ట్రక్ డ్రైవర్ వన్ వే రోడ్డుమీద వెళ్తున్నాడు. అక్కడ ఇద్దరు ట్రాఫిక్ పోలీసులు వున్నారు. ఇద్దరూ అతడిని చూశారు. కానీ ఫైన్ మాత్రం వేయలా? ఎందుకని?

మాటల కోట - 7

రూపకల్పన : వెంకట సుబ్బారావు కావూరి

1	2		■	3	4	5		■
6		■	7				■	8
	■	9		■	10		11	
12			■	13	■	14		
	■	15	16	■	17	■		■
■	18	■	19	20	■	21		22
23		■	24		25	■	26	
■	27			■	28	29	■	
30		■	■	31			■	

అడ్డం

1. మొసలి (3)
3. తన తదనంతరం నెరవేర్చాల్సిన కోరికల పత్రం (4)
6. ప్రమాదం (2)
7. లెక్కలేసేవాడు (4)
9. విసుగుపుట్టించే వాగుడు (2)
10. లంచావతారులు మెక్కేది, దేవుడికి కట్టేది (4)
12. స్థిర నివాసం (3)
13. రమ్మనండి (1)
14. తెలియక (3)
15. అడ్డం ఆరు లాంటిదే (2)
17. అడ్డం 13కు ఇది చేరితే పాతకాలపు పాలకుడు (1)
19. పొమ్మనలేక ఇది పెట్టటమంటారు. అటు నుంచి ఇటొచ్చింది (2)
21. ప్రేమ (3)
23. చేపలకోసం, లొంగదీయటం కోసం విసిరేది (2)
24. ఊగేది. పూర్వం గోడ గడియారాల్లో విధిగా ఉండేది (3)
26. కట్ట, ఒడ్డు, అంచు (2)
27. పెద్దరాళ్లు, బుర్రలేనివాళ్లంటూ దీన్ని ఏకవచన ప్రయోగం చేస్తుండటం కద్దు (3)
28. ఏడు రోజులు (2)
30. పొట్టయిన విధానమే (2)
31. గోలగోల. మధ్య అక్షరం దీర్ఘం ఎగిరిపోయింది (3)

నిలువు :

1. పదండి ముందుకు ... పదండి ముందుకు ఎక్కడ (5)
2. చూసి, ప్రసవించి (2)
3. పాత సినిమాల్లో బోలెడన్నిసార్లు కన్పించిన వాయిద్యం (2)
4. వాడితేలిన, ముల్లు (3)
5. ఒకప్పుడు- ఈరోజు. రెండవది తడబడింది (4)
7. భీములంగారి ఆయుధం (2)
8. పైరులో పిచ్చి మొక్కలు (3)
9. భూమి లోపలి దారి (3)
11. పట్టణ రాజ్యం (5)
16. గంగడోలే, ఆవు మెడకింద వేలాడే చర్మం. (4)
18. ఆనకట్ట (4)
20. పూర్ణం కొరవడిన పంటభూమి (2)
22. బహుమానం, గౌరవం (4)
25. గజిబిజిగా మారిన తీరు, పద్ధతి (3)
29. రంభను పిలవండి, కింద నుంచి మోయలేనిది (2)

మాటలకోట - 6 జవాబు

1 సం	క్రాం	2 తి	■	■	3 అం	త	4 ర్జా	5 లం
త	■	6 రు	ణం	■	తః	■	7 ద	బో
8 కం	9 మ	గ	■	10 పు	పు	లు	■	ద
■	11 క	లి	12 కి	■	రం	■	■	రు
13 జ్వ	రం	■	14 రా	15 క	■	16 వ	17 రు	డు
■	దం	■	18 యి	రా	ప	■	డు	■
19 స	■	20 డు	■	ఖం	■	21 ఖం	ము	22 శ్రీ
23 మ	24 ను	వు	■	డి	■	డ	■	రం
25 గ్రం	థా	ల	యం	■	26 ప	న	■	గం

కలం స్నేహం

హాయ్ చిన్నారి నేస్తాలూ!

మీకూడా వీళ్లలాగా కలంస్నేహం చెయ్యాలని ఉందా? మరి ఆలస్యం ఎందుకు? ఒక పోస్ట్‌కార్డు తీసుకొని మీ పేరు, వయసు, తరగతి, స్కూలు, హాబీలు, చిరునామా రాయండి. ఆ తర్వాత మీ కలర్‌ఫోటోను అతికించి పోస్ట్ చెయ్యండి. అంతే ఎంచక్కా ప్రచురిస్తాం. అన్నట్టు, ఈ పుస్తకాన్ని మీ స్నేహితులకూ చూపించి అన్ని విషయాలు చెప్పండి. వాళ్లకు కూడా కలం స్నేహం చెయ్యాలని వుంటే కార్డు మీద రాసి మాకు పంపమనండే. మరి మా అడ్రస్

కలంస్నేహం, బాలనేస్తాలు, మోటూరు హనుమంతరావు భవన్, 21/1,
ఆజామాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాద్.

పేరు: ఎస్.మల్లికార్జునరాజు
చదువు: 9వ తరగతి
వయస్సు: 14 సం॥
స్కూలు: అంజలి స్కూల్
లక్ష్యం: డాక్టర్ కావడం
హాబీలు:క్రికెట్, షటిల్ ఆడడం, కలంస్నేహం చేయడం
చిరునామా: ఎస్.మల్లికార్జునరాజు, అంజలి స్కూల్, సుగుణ జూనియర్ కాలేజీ ఎదురుగా, నయానగర్, కోదాడ, నల్లగొండ.

పేరు: డి. సాయితేజ
చదువు: 2వ తరగతి
వయస్సు: 8సం॥
స్కూలు: అభ్యుదయ హైస్కూల్
లక్ష్యం: డాక్టర్ కావడం
హాబీలు: కార్టూన్లు చూడడం, పుస్తకాలు చదవడం
చిరునామా: డి. సాయితేజ సన్నాఫ్ డి. వీరయ్య, డో.నెం.21/1, ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాద్.

పేరు: జె.పి. గిరిబాబు
చదువు: 7వ తరగతి
వయస్సు: 12సం॥
స్కూలు: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
లక్ష్యం : ఎం.ఆర్.ఓ. కావడం
హాబీలు:క్రికెట్ ఆడడం, చదువుకోవడం, జోక్స్ వేయడం
చిరునామా: జె.పి. గిరిబాబు సన్నాఫ్ జె.పి. బాబు, ఇం.నెం. 5-38, ఊట్ పల్లి (గ్రా), బోధన్ (మం), నిజామాబాద్.

పేరు: డి. తేజస్వి
చదువు: 5వ తరగతి
వయస్సు: 10సం॥
స్కూలు: అభ్యుదయ హైస్కూల్
లక్ష్యం: ఆర్టిస్ట్ కావడం
హాబీలు: పెయింటింగ్ వేయడం, పుస్తకాలు చదవడం
చిరునామా: డి. తేజస్వి డాటరాఫ్ డి. వీరయ్య, డో.నెం.21/1, ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాద్.

పేరు: ఎస్.నాగార్జున
చదువు: 7వ తరగతి
వయస్సు: 12 సం॥
స్కూలు : అంజలి స్కూల్
లక్ష్యం : డాక్టర్ కావడం
హాబీలు: కోకో, చెస్ ఆడడం, టీవీ చూడడం
చిరునామా: ఎస్.నాగార్జున అంజలి స్కూల్, సుగుణ జూనియర్ కాలేజీ ఎదురుగా నయానగర్, కోదాడ, నల్లగొండ.

పేరు: సిహెచ్.స్వాతి
చదువు: 5వ తరగతి
వయస్సు: 10సం॥
స్కూలు: ఆంధ్రయువతి మండలి
లక్ష్యం : డాక్టర్ కావడం
హాబీలు: కథల పుస్తకాలు చదవడం
చిరునామా: సిహెచ్.స్వాతి డాటరాఫ్ సిహెచ్. వాసు, డో.నెం.21/1, ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాద్

ఫ్యాన్లండీ బాబూ...

ఎక్కడ ఏ క్రీడలు జరిగినా ఫ్యాన్లదే సందడంతా. అదే బాస్ సందడంతా అభిమానులదే ! రకరకాల వేషధారణలో ప్రేక్షకుల గ్యాలరీలో కూర్చుని కేరింతలు కొడుతూ క్రీడాకారులను ఉత్తేజపరుస్తుంటారు. అందాకా ఎందుకు! ఇప్పుడు ప్రపంచ ఫుట్‌బాల్ పోటీల్లో వీరే హాట్ టాపిక్. ఎంత విచిత్రంగా తయారై వస్తే అంత క్రేజ్. పత్రికలు, చానళ్లు వీరి ఫొటోలు ప్రచురించకుండా, వీరిని ప్రత్యేకంగా చూయించకుండా వుండవుగా. అలా మన ముందుకు వచ్చినవే ఈ చిత్రరాజాలు.

క్రేజీ ఫ్యాన్లా మజాకా!